# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 20, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు


## రాజన్న క్షేత్రం భక్తజన సంద్రం



2లో...

## రేషన్ బియ్యం దందాపై

# నిఘా



2లో..

అక్రమ రవాణాను అడ్డుకునేందుకు చర్యలు

బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా ముమ్మర తనిఖీలు

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలో రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఒక వైపు పోలీసు శాఖ, మరోవైపు విజిలెన్స్ అధికారులు నిఘా పెంచారు. రోజు రోజుకు రేషన్‌బియ్యం, అక్రమ రవాణా దందా పెరుగుతుండడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. ప్రభుత్వం కూడా ఈ విషయంలో సీరియస్‌గా ఉండడంతో అధికారులు నిఘా పెంచారు. దీంతో రేషన్ డీలర్‌లలో ఆందోళన ప్రారంభం అయ్యింది. కొన్ని మండలాల్లో రేషన్ డీలర్‌లే కార్డు హోల్డర్‌ల నుండి బియ్యం కొనుగోలు చేసుకుని దళారీలకు అమ్ముతున్నట్లు సమాచారం. కొందరు బియ్యం అక్రమ దందాకు తెర లేపడంతో ఆ నోటా, ఈ నోటా పడి బహిర్గతమైంది. ఈ దందాలో పాత్రదారులు, సూత్రదారులను గుర్తించిన అధికారులు నిఘా ఉంచి అందుకు బాధ్యులైన వారిపై అవసరమైతే పీడీయాక్ట్‌ను కూడా నమోదు చేసేందుకు సిద్ధమవుతున్నారు.



## పకడ్బందీ పరీక్షల నిర్వహణపై

# ఫోకస్

ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

పొరపాట్లు జరగకుండా చూడాలని సర్కారు ఆదేశం

28 నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

2లో..

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ప్రశ్నాపత్రాలు లీక్ అవ్వకుండా పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు ఇంటర్‌మీడియట్ బోర్డ్ అధికారులు, ప్రభుత్వం దృష్టి సారించింది. గత విద్యాసంవత్సరం 10వ తరగతి వార్షిక పరీక్షల సమయంలో ప్రశ్నాపత్రాలు లీక్ అవ్వడంతో పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టడంతో పాటు విద్యార్థులు నష్టపోయారు. దీంతో ముందస్తుగానే ప్రభుత్వం ఇంటర్‌మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది.

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

# కారు బోల్తా

- స్వల్ప గాయాలు, చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలింపు
- అంబర్‌పేట్ వద్ద ఘటన





జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబర్‌పేట్ హైవే రోడ్డు వద్ద ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ వాహనం బోల్తా పడడంతో స్వల్ప గాయాలు అయ్యాయి.

2లో...

సివిల్ రైట్స్ డేలో మంత్రి, ఎమ్మెల్యేలతోపాటు

# కలెక్టర్ పాల్గొనాలి



2లో...

- ప్రతిష్టాత్మకమైన సివిల్ రైట్స్ డేను నిర్లక్ష్యం చేస్తున్న మండల స్థాయి అధికారులు
- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు

పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త: దళిత వర్గాలకు అండగా, భరోసాగా ఉండేందుకు, భారత రాజ్యాంగంలో కల్పించిన సివిల్ రైట్స్ డే పెద్దపల్లి జిల్లాలో కొంత మంది మండల స్థాయి అధికారుల వల్ల తూతూ మంత్రంగా ..

## ప్రజావాణి అర్జీలను

# పరిష్కరించండి

- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సంబంధిత అధికారులను ఆదేశించారు.




2లో...

# ప్రజావాణి అర్జీలను పరిష్కరించండి

మొదటి పేజి తరువాయి..

సోమవారం సమీకృత జిల్లాకార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను అదనపు కలెక్టర్ దివాకర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 16 ఫిర్యాదులు,వినతులు వచ్చాయని,వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర్,కోరుట్ల,మెట్‌పల్లి ఆర్డీవోలు,రాజేశ్వర్,శ్రీనివాస్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్,డిఆర్డీవో సంపత్‌రావు,జెడ్పి సిఈవో గౌతమ్‌రెడ్డి,కలెక్టరేట్ ఏఓ హన్మంతరావు,వివిధ జిల్లా అధికారులు,కలెక్టరేట్ పర్యవేక్షకులు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ రైట్స్ డేలో మంత్రి, ఎమ్మెల్యేలతోపాటు కలెక్టర్ పాల్గొనాలి

మొదటి పేజి తరువాయి..

కొనసాగుతుందని సీనియర్ జర్నలిస్ట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, మాజీ జడ్పిటిసి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు లంక సదయ్య పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్‌కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రతి నెల చివరి రోజు నిర్వహించే ఎస్సీ, ఎస్టీల సాధక, బాధకాలు గ్రామాలలో వారు ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి, తదితర అంశాలపై పరిష్కారం కొనసాగే దిశగా నిర్వహించే సివిల్ రైట్స్ డే, అందుకు విరుద్ధంగా మండల స్థాయి అధికారులు, తహశీల్దార్, ఇతర అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. సివిల్ రైట్స్ డే రోజు జిల్లాకు చెందిన మంత్రి, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఎస్సీ డిపార్ట్మెంట్ అధికారులు, తహశీల్దార్‌లు, సంబంధిత పోలీసు అధికారులు పాల్గొనక పోవడం వల్ల సివిల్ రైట్స్ డే ప్రాధాన్యత తగ్గి తూతూ మంత్రంగా కొనసాగుతుందని అన్నారు. ప్రతి నెల ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పౌర హక్కుల దినాన్ని నిర్లక్ష్యం చేయకుండా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రేషన్ బియ్యం దందాపై నిఘా !

మొదటి పేజీ తరువాయి

జిల్లాలోని పలు చోట్ల రేషన్ బియ్యం కొనుగోలు చేసుకుని పక్క రాష్ట్రానికి సరఫరా చేస్తున్నట్లు సమాచారం. అక్రమ కొనుగోలు చేసుకుంటున్న రేషన్‌బియ్యాన్ని గుట్టల్లో, తోటల్లో, గ్రామాలకు వెలువల ఉన్న ప్రాంతాల్లో వాహనాలు తరలించి నిల్వ చేసి లారీల్లో తరలిస్తున్నట్లు తెలుస్తోంది. రేషన్‌బియ్యాన్ని పక్కదారి పట్టించేవారిపై గట్టి నిఘా ఉంచామని, అవసరమైతే పీడీయాక్ట్‌ను నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు. తీగ లాగితే డొంక కదిలినట్టు రేషన్‌బియ్యం దందా కొనసాగుతున్న కేంద్రాన్ని గుర్తించిన పోలీసులు మరింత నిఘా పెట్టి అక్రమ బ్లాక్ మార్కెట్ తరలింపును అడ్డుకుంటున్నారు. గోధాముల నుండి దుకాణాల వరకు రేషన్ బియ్యం చేరవేసే లారీలకు అధికారులు జీపీఎస్‌ను ఏర్పాటు చేశారు. అయినప్పటికి కళ్ళు కప్పి బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నట్లు తెలుస్తుంది. అక్రమ బియ్యం దందా చేసేందుకు విభిన్న మార్గాలను వెతుక్కుంటున్నప్పటికి ఎక్కడ ఒక చోట దొరికిపోతున్నారు. గోధాములలోనే బియ్యాన్ని లోడ్ చేసిన అనంతరం మరింత నిఘా ఉంచి పరిశీలించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే పోలీసు, విజిలెన్స్ అధికారులు గోదాముల వద్ద కూడా నిఘా ఉంచుతున్నట్లు సమాచారం. కొందరు వ్యక్తులు ఈ దందాలో కీలకంగా వ్యవహరిస్తుండడంతో వారిపై నిఘా ఉంచి ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. ఇక రేషన్ దుకాణాలను కూడా తనిఖీ చేసేందుకు అధికార యంత్రాంగం సమాయత్తం అవుతుంది. ప్రభుత్వం కూడా ఈ విషయంలో సీరియస్‌గా తీసుకోవడంతో అవసరమైతే కేసులు పెట్టాలని ఆదేశించడంతో అధికారులు, పోలీసు శాఖ సిబ్బంది ముమ్మర తనిఖీలు కొనసాగిస్తున్నారు. రేషన్ దుకాణాలలో ఈ మధ్యకాలంలో లావు బియ్యం ఇస్తుండడంతో వాడుకునేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. తీసుకున్న బియ్యాన్ని కొందరు బయట వ్యక్తులకు అమ్ముతుండడంతో అక్రమ బియ్యం వ్యాపారం రోజు రోజుకు పెరుగుతుంది. ఈ నేపథ్యంలో అధికారులు, పోలీసు శాఖ అక్రమ బియ్యం రవాణాపై ఉక్కుపాదం మోపేందుకు చర్యలు చేపట్టింది.

# హెల్మెట్ పెట్టుకోవడం బాధగా కాకుండా బాధ్యతగా భావించాలి




- రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాసులు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** హెల్మెట్ పెట్టుకోవడం బాధగా కాకుండా బాధ్యతగా భావించాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాసులు అన్నారు. సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్ యొక్క ఉపయోగాల గురించి అవగాహనలో భాగంగా సోమవారం హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీని గోదావరిఖనిలో నిర్వహించారు. కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్ నుంచి ప్రారంభం అయ్యి ఎఫ్‌సిఐ క్రాస్ రోడ్డు, మున్సిపాలిటీ టి జంక్షన్, గాంధీ చౌక్ మీదుగా, 5వ ఇంక్లయిన్ అక్కడి నుంచి తిరిగి గాంధీ చౌక్ వరకు వచ్చి ర్యాలీ ముగిసింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడు తూ రామగుండం కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ రోజు రోజుకు పెరుగుతుందని, దానిలో భాగంగా ట్రాఫిక్ సమస య్యగా మారుతుందని, ట్రాఫిక్ సమస్యను తగ్గించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించా లని సూచించారు. అనంతరం హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని అవగాహన కల్పించే కొన్ని పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన, గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, ఆర్‌టిఓ రంగారావు, ఎంవిఐ బీమ్‌సింగ్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ రావు, గోదావరిఖని టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రావు, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో శిక్షణ పూర్తి చేసుకొని పోలీస్‌కి కీర్తి ప్రతిష్టలు తీసుకు రావాలి

- పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమిషనరేట్ నుంచి ఎన్నికైన మీరు క్రమశిక్షణతో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకోవాలని ట్రైనీ కానిస్టేబుళ్లకు పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు సూచించారు. పోలీస్ కానిస్టేబుళ్లుగా ఎంపికై తొమ్మిది నెలల శిక్షణకు వెళ్తున్న ట్రైనీ కానిస్టేబుళ్లతో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు సోమవారం మాట్లాడారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేటి పరిస్థితులకు తగ్గట్లుగా ప్రజలకు సేవలందించే రీతిలో ట్రైనీ కానిస్టేబుళ్లకు శిక్షణసమయంలో మానసికంగా, శారీరకంగా, అలాగే వివిధ అంశాలపై అవగాహన కల్పించే తరహాలో శిక్షణ అందజేయబడుతుందని, మీరు ఎలాంటి పరిస్థితుల్లోనైనా విజయం సాధించే తరహాలో శిక్షణ అందించబడుతుందని, మీరు పొందే శిక్షణతో మీరు పదవీ విరమణ పొందే వరకు ఎలాంటి సమస్య వచ్చిన ఎదుర్కొనే పోలీసు అధికారిగా రూపాంతరం చెందుతారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రజలకు దగ్గరగా ఉండి సేవ చేసే అవకాశం ఒక్క పోలీసు శాఖకు మాత్రమే ఉంటుందని అన్నారు. పోలీసు ఉద్యోగం సాధించిన మీకు సమాజంలో, కుటుంబంలో మంచి మర్యాద, గౌరవం, గుర్తింపు లభిస్తుందని అన్నారు.

# పకడ్బందీ పరీక్షల నిర్వహణపై ఫోకస్

మొదటి పేజి తరువాయి..

28 నుండి ఇంటర్‌మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మార్చి 18 నుండి 10వ తరగతి పరీక్షలు ప్రారంభించనున్నారు. ఈ రెండు పరీక్షలు కీలకం కావడంతో ఇప్పటి నుండే ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఎలాంటి తప్పిదాలు చోటుచేసుకోకుండా విద్యార్థులు నష్టపోకుండా వారిలో భయంలో తొలిగేలా సజావుగా పరీక్షలు నిర్వహించేలా చూడాలని అధికారులు ఆదేశించారు. ఇప్పటికే మూడు దశల్లో ప్రాక్టికల్ పరీక్షలు పూర్తి అయ్యాయి. 16న ఇంటర్‌మీడియట్ ప్రథమ సంవత్సరం ఆంగ్ల ప్రయోగ పరీక్ష పూర్తి అయ్యింది. ఈ నెల 28 నుండి థియరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఇప్పటికే అధికారులు ఛీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్లు, పేపర్ కస్టోడియన్స్, స్క్వాడ్స్ బృందాల సమావేశాలు నిర్వహించి పరీక్షల నిర్వహణను సీరియస్‌గా తీసుకోవాలని ఆదేశించారు. ప్రశ్నాపత్రాలు సమయాన్ని మొదలుకొని వాటిని పరీక్ష, వాటిని చేరవేయడం, సమాధాన పత్రాలను మూల్యాంకన కేంద్రాలకు తరలించేంత వరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. గతంలో ఆరోపణలను ఎదుర్కొన్న అధికారులకు మాత్రం విధుల్లోకి తీసుకోవద్దని ఆదేశించారు. గతంలో పొరపాట్లకు కారణమైన వారిని పక్కన పెట్టేందుకు నిర్ణయించారు. 2019లో ఇంటర్‌బోర్డు వ్యవహారం వివాదాస్పదంగా మారిన సంగతి తెలిసిందే. పలువురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడడంతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. గత పరిస్థితులను సమీక్షించిన ప్రభుత్వం, అధికారులు ఈ ఏడాది ఇంటర్‌మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటుంది.

# రాజన్న క్షేత్రం భక్తజన సంద్రం

మొదటి పేజి తరువాయి..

- మేడారం జాతర నేపథ్యంలో భారీ సంఖ్యలో భక్తులు
- భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణాలు

**వేములవాడ, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం సోమవారం భక్తులతో జనసంద్రంగా మారింది. ఈ నెలలో మేడారం జాతర ఉండటంతో వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. ఆలయంలోని క్యూలైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి. భక్తులు ధర్మగుండం వద్ద పుణ్య స్నానాలు ఆచరించి, క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీతో అభిషేకాలు రద్దు చేశారు. కళ్యాణ కట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. ఆర్జిత సేవలైన స్వామివారి నిత్య కళ్యాణం, సత్యనారాయణ వ్రతాలు, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనానికి దాదాపు 5గంటల సమయం పట్టింది. భక్తుల వాహనాలతో పార్కింగ్ ప్రదేశం నిండిపోయింది. దాదాపు 50వేల పైచిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కారు బోల్తా

మొదటి పేజి తరువాయి..

ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ సోమవారం ఉదయం హైదరాబాద్ నుండి ధర్మపురికి బయలుదేరారు. మార్గమధ్య ఎండపల్లి మండలం అంబర్‌పేట్ వద్ద ఎదురుగా వస్తున్న లారీని డ్రైవర్ తప్పించబోవడంతో అదుపుతప్పి పక్కనే ఉన్న చెట్టుకు ఢీకొని బోల్తా పడ్డది కారులో ప్రయాణిస్తున్న లక్ష్మణ్‌కుమార్‌తో పాటు మిగితా సిబ్బందికి స్వల్ప గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని కరీంనగర్ అపోలో రిచ్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. లక్ష్మణ్ కుమార్‌కు అన్ని రకాల పరీక్షలు నిర్వహించగా ఆయన ఆరోగ్యం బాగానే ఉందని వైద్యులు తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు, అధికారులు వెల్గటూర్ ఎస్సైతో పాటు పలువురు అపోలో ఆసుపత్రికి వద్దకు చేరుకున్నారు. మెరుగైన చికిత్స నిమిత్తం లక్ష్మణ్‌కుమార్‌ను హైదరాబాద్‌కు తరలించారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండల కేంద్రంలో సోమవారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్తారం ప్రభుత్వ పాఠశాలలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల సంయోజక్ కోటగిరి అంజి ప్రసాద్, పెయ్యల కుమార్, అంజి, రజనీకాంత్, సాయి కిరణ్, అనిల్, మధూకర్, కిరణ్ తదితరులున్నారు.

# బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి శంకర్

**వేములవాడ, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి శంకర్‌ను నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపు కోసం శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.

# ప్రభుత్వ విప్‌ను కలిసి డిపిఆర్ఓ

**వేములవాడ, ప్రభాతవార్త:** జిల్లా పౌర సంబంధాల అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వి.శ్రీధర్ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విప్‌కు పుష్ప గుచ్ఛం అందజేశారు. నూతన డిపిఆర్ఓకు ఆది శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పథకాల సమాచారం ప్రజలకు చేరవేయాలని సూచించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి వెంట పౌర సంబంధాల శాఖ ఏడి దశరథం తదితరులున్నారు.

# ఉరివేసుకొని ఆత్మహత్య

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన కొండూగారి లాస్య (25) అనే వివాహిత ఈ నెల 18న మధ్యాహ్నం ఒంటి గంటకు ఉరివేసుకొని మృతి చెందిందని ఎస్ఐ కె.శేఖర్ రెడ్డి తెలిపారు. పోతుగల్ గ్రామానికి చెందిన కొండూగారి దేవరాజు అనే వ్యక్తితో లాస్యకు వివాహం జరిగిందని, అయితే మృతురాలు సిద్దిపేటలోని ఒక ప్రైవేట్ స్కూల్‌లో టీచర్‌గా పని చేస్తుందని తెలిపారు. అయితే పని చేసే స్కూల్ వద్ద ఒక వ్యక్తి గురించి మృతురాలి భర్త అనుమానం పెంచుకొని విపరీతంగా వేధింపులకు గురి చేస్తున్నాడని, అంతేగాకుండా వరకట్నం కూడా తీసుకు రావాలని వేధిస్తుండే వాడని, దీంతోమనస్తాపానికి గురైన వేధింపులు భరించలేక ఉరివేసుకుందని, దీన్ని గమనించి సిద్దిపేట ఆసుపత్రికి తరలించగా, అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారని తెలిపారు. మృతురాలి తండ్రి పంతం నాంపల్లి ఫిర్యాదు మేరకు మృతురాలి భర్త కొండూగారి దేవరాజు, మామ కొప్పు నర్సయ్య, అత్త వజ్రమ్మ, ప్రవీణ్, కళ్యాణిలపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ 397వ జయంతి

కొడిమ్యాల,ప్రభాతవార్త : చత్రపతి శివాజీ మహారాజ్ 397వ జయంతి పురస్కరించుకొని కొడిమ్యాల మండల కేంద్రంలో బస్టాండ్‌లోని శివాజీ చౌక్ వద్ద శివాజీ విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా జరిపారు.హిందూ ధర్మరక్షణ సమితి ఆధ్వర్యం లో కొడిమ్యాల పట్టణం,మండలంలోని వివిధ గ్రామాల మీదుగా శివాజీ వేషధారణతో ఓపెన్ టాప్ జీప్ వాహనంలో యువతీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.వీర శివాజీ అంటూ నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు.



చెప్యాల గ్రామంలో కాషాయపు జెండా ఎగరవేసి జయంతి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్,వైస్ ఎంపిపి పార్లపల్లి ప్రసాద్, కృష్ణారావు,ఎంపిటిసిలు,నాయకులు,హిందూ ధర్మరక్షణ సమితి,హిందూ సంస్థల ప్రతినిధులు మాణిక్యంశ్రీనివాస్,హరీష్ రాయణవేణి మాధవ్,బోగరాకేష్,అంకం జనార్ధన్, చెన్నదేవేంధర్,బైరి కార్తిక్,జమాల్పూరి రాజేందర్, మహేంధర్,నాగరాజు,మనోజ్,మంచాల శ్రీనివాస్,బండ లింగారెడ్డి,గుంటి ఎల్లయ్య, చిరంజీవి,పులి వెంకటేష్,మొగిలి వెంకటేష్,పిసరి గణేష్,ఒరగంటి సాయికిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## పాఠశాల ఆవరణలో ట్రాన్స్‌ఫారం ప్రమాదం పొంచి ఉందంటున్న విద్యార్థులు,గ్రామ ప్రజలు



కొడిమ్యాల,ప్రభాతవార్త : కొడిమ్యాల మండలం అప్పారావుపేట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ముందు ఉన్న స్థలంలో నూతనంగా విద్యుత్ ట్రాన్సార్మర్ల దిమ్మె కట్టి ట్రాన్సార్మర్ ఏర్పాటు జరిగింది.దాని చుట్టూ ఎటువంటి రక్షణ కవచం లేదు అని విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు తెలిపారు.విద్యుత్ శాఖ అధికారులకు స్థానికులు విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల ముందు స్థలంలో ట్రాన్సారం దిమ్మె ఏర్పాటు చేయవద్దని వేరే స్థలంలో ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను కోరినట్లు స్థానికులు తెలిపారు.విద్యుత్ శాఖ అధికారులను వివరణ కోరగా విద్యుత్ ట్రాన్సారం దిమ్మె చుట్టూ కొద్ది రోజుల్లో ఫినిషింగ్ ఏర్పాటు చేస్తామన్నారు.చుట్టుప్రక్కల వారికి,విద్యార్థులకు,ఎటువంటి ప్రమాదం లేదని పూడూర్ ఏఈ శ్రీనాథ్ తెలిపారు.

## జీవన్‌రెడ్డిని విమర్శించే స్థాయి అరవింద్‌కు లేదు



కోరుట్ల, ప్రభాతవార్త : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని విమర్శించే స్థాయి ఎంపీ అరవింద్‌కు లేదని కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కటుకం చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరో పంపిణీ చేసిన కరపత్రాలకు ఎమ్మెల్సీకి సంబంధం లేదన్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిపై అర్థరహిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదన్నారు.

## కోటి నవదుర్గా మహిళా లయన్స్ క్లబ్‌కు అవార్డులు



కోరుట్ల, ప్రభాతవార్త : పట్టణంలోని కోటినవదుర్గా మహిళా లయన్స్ క్లబ్‌కు 2022-23లాయనన్సాక్ సంవత్సరానికి 320గా జిల్లాకు బెస్ట్ అవార్డులు అందుకున్నారు. పట్టణంతో పాటూ పరిసర ప్రాంతాల ప్రజలకు ఉచిత సేవలందించినందుకు గానూ బెస్ట్ ప్రెసిడెంట్‌గా ఆడెపు కమలమధు, కార్యదర్శిగా రమ, కోశాధికారిగా వనపర్తి రమ్యచం ద్రమోహన్, బెస్ట్ జోన్ చైర్మెన్‌గా చాప వందనలు అవార్డులు సొంతం చేసుకోగా, గవర్నర్ అనుమల్ల రాజిరెడ్డి, ఉప గవర్నర్ రిక్కాల నారాయణలు అవార్డులను మంచిర్యాలలో అందజేసి సన్మానం చేశారు. అవార్డులు పొందిన వారిని లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల, కోటినవదుర్గా మహిళా లయన్స్ క్లబ్ ప్రముఖులు అభినందించారు.

## హిందూ సంప్రదాయాలను హేళన చేసిన తజ్జోద్దిన్‌పై చర్యలు తీసుకోవాలి



కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన ఎకీన్‌పూర్ సింగిల్ విండో డైరెక్టర్ మహమ్మద్ తజ్జోద్దిన్ బాబా అనే వ్యక్తి సోషల్ మీడియాలో హిందువుల పెళ్లిళ్లు, సంప్రదాయాలపై హేళన చేస్తూ మనోభావాలను దెబ్బతీస్తూ సోషల్ మీడియాలో వాట్సప్ గ్రూప్‌లలో పోస్టులు పెట్టారని, ఆ వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ నాయకులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## భద్రత మన నినాదం కాదు..విధానం కావాలి

-- ఎస్ఐ స్వామి

పాలకుర్తి, ప్రభాత వార్త: భద్రత మన నినాదం కాదని... అది మన విధానం కావాలని బసంత్ నగర్ ఎస్ఐ ఆర్. స్వామి అన్నారు. సోమవారం ప్రారంభమైన 35వ రహదారి భద్రత వారోత్సవాలను ఆయన బసంత్ నగర్ లో ప్రారంభించారు. కన్నాల టోల్ ప్లాజా వద్ద హెచ్‌కెఆర్ యాజమాన్యం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... భద్రత మన నినాదం కాదని... విధానమని అన్నారు. ప్రతి ఒక్కరు భద్రత నియమాలను పాటించాలని అన్నారు. మనం ఎం వాడే వాహనాలన్నింటికి సరైనా పత్రాలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టోల్ ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

## వీరత్వానికి ప్రతీకగా నిలిచిన యోధుడు ఛత్రపతి శివాజీ

-- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ రూరల్, ప్రభాత వార్త: వీరత్వానికి ప్రతీకగా నిలిచిన యోధుడు ఛత్రపతి శివాజీ అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఛత్రపతి మహారాజ్ 393 జయంతి వేడుకలను పురస్కరించుకుని జయవరం, అయ్యోరుపల్లి గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. స్వరాజ్యకాంక్షను రగిలించి చరిత్ర పుటల్లో సువర్ణధ్యాయంగా నిలిచిన యోధుడని అన్నారు. భారత జాతి సగర్వంగా చెప్పుకునే ధీరుడని, భారత వీరత్వానికి ప్రతీకగా నిలిచిన యోధుడని అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ ను నేటి యువతరం యువకులు ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఆరె క్షత్రియులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోను కలిసిన ఎంపీటీసీ సభ్యులు



కోనరావుపేట,ప్రభాతవార్త: కోనరావుపేట మండల పరిషత్ అధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన శశికలను ఎంపీటీసీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం తన కార్యాలయంలో మండలంలోని ఎంపీటీసీలు కలిసి,శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధిలో తమ వంతు సహకారం అందిస్తామని, మండలాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లాలని వారు ఆకాంక్షించారు. ఎంపీడీవోను కలిసిన వారిలో వైస్ఎంపీపీ వంగపల్లి సుమలత,కాశవేణి మమత, మంజుల, చారీ, బీఆర్ఎస్ నాయకులు వంగపల్లి శ్రీనివాస్, కాశవేణి మహేష్, రవీందర్‌రెడ్డిలు ఉన్నారు.

## గ్రామీణ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమం



వేములవాడ రూరల్, ప్రభాత వార్త: వేములవాడ రూరల్ మండలం లోని మర్రిపల్లి గ్రామంలో జగిత్యాల జిల్లా పొలాసా వ్యవసాయ కళాశాల విద్యార్థులు క్షేత్రస్థాయిలో పర్యటన చేపట్టారు. స్థానిక రైతు వేదిక కేంద్రంలో గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక తులనం కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా సామాజిక వనరులు ప్రిఫరెన్స్, ర్యాకింగ్ సమస్యల చెట్టు, మాట్రిక్స్, ర్యాంకింగ్ కాలానుగుణ పట్టిక ఏఈవోలు అనూష, సందీప్, వ్యవసాయ కళాశాల విద్యార్థినీలు మానస, వేక్షిత, దివ్య, రచన, గ్రామస్తులు, కోడూరు దేవయ్య, పరశురాములు, లక్ష్మం తిరుపతి, శేఖర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ట్రస్మా నూతన కార్యవర్గం



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు ఉపాధ్యాయుల సంఘ నూతన కార్యవర్గం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ట్రస్మ సభ్యులు.

## ఎండపల్లి మండలం నూతన తహశీల్దార్



ఎండపల్లి,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని తహశీల్దారుగా కొడిమ్యాల నుండి బదిలీపై వచ్చిన కదార్ల రవికాంత్ సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

## కొండగట్టు ఆలయంను సందర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



మల్యాల, ప్రభాత వార్త: ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయాన్ని సోమవారం సాయంత్రం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలోని పలు పరిసరాలను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. రానున్న చిన్న హనుమాన్ జయంతితో పాటు సాధారణంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఆయన అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో వైరాగ్యం అంజయ్య తో పాటు సూపరింటెంట్ శ్రీనివాస్ శర్మ, మల్యాల ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ తో పాటు దేవస్థానం వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీ అరవింద్‌పై ఆరోపణలు చేస్తూ కరపత్రాలు పంచడం సరికాదు

**కోరుట్ల, ప్రభాతవార్త**

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురిపై అసత్య ఆరోపణలు చేస్తూ పేర్లలో కరపత్రాలను విడుదల చేయడం పార్టీ క్రమశిక్షణకు వ్యతిరేకమని, కరపత్రాలు పంచడం సరికాదని బీజేపీ కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్ అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ రంగంలో ఒక్క అవినీతి, ఆరోపణలు లేకుండా రాజనీతితో గత ఐదు సంవత్సరాలలో నిజామాబాద్ పార్లమెంట్‌లో అభివృద్ధికి మారుపేరు అరవింద్ అన్నారు. రైతుల చిరకాల కోరిక పసుపు బోర్డు, కార్యకర్తల సంక్షేమ నిధి, ధర్మపురి ఫౌండేషన్ ద్వారా వందల మంది పసిపిల్లలకు ప్రాణాదాత, ప్రతి గ్రామంలో కుల సంఘాలకు భవన నిర్మాణాలకై ఎంపీ నిధులు మంజూరీ చేశారన్నారు. ప్రజాధారణ పొందిన వ్యక్తి అరవింద్ అని, ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు జాతీయరహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుండి అధిక నిధులు తీసుకువచ్చిన గొప్ప వ్యక్తియని కొనియాడారు. అరవింద్ అసత్య ఆరోపణలు చేస్తూ కరపత్రాలు పంచడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రుద్ర శ్రీనివాస్, మండల, పట్టణాధ్యక్షులు బొడ్ల రమేష్, బింగి వెంకటేష్,



నాయకులు రాజుపాల్, విజయ్, లింగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరేష్, నవీన్, జ గదీశ్వర్, ధనుంజయ్, లక్ష్మీనారాయణ, సాగర్, ప్రకాష్, బ్రహ్మం, ఉదయ్, ఆంజనేయులు, లక్ష్మణ్, రమేష్, సంతోష్, అశోక్, సత ్యనారాయణ, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## సంగీత గాయకుడిగా రాణిస్తున్న సుల్తాన్‌పూర్ విద్యార్థి

- మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా జ్ఞాపికత అందజేత



**ఎలిగేడు,ప్రభాతవార్త :**

చిన్న వయసులోనే సంగీత గాయకుడిగా వివిధ ప్రదేశాలలో తన గానంతో ప్రజలను అబ్బురపరుస్తున్న సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన అక్కినపల్లి అభిరామ్ ఆదివారం కరీంనగర్‌లో జరుగుతున్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న అభిరామ్ నీ రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా మెమొంటో,సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా చిన్న వయసులోనే తన సంగీత గానంతో ప్రతిభా చూపుతున్న అభిరామ్ కు మంచి భవిష్యత్తు ఉందని ఆకాంక్షిస్తూ ఆశీస్సులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కినపల్లి నాగరాజుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**జూలపల్లి,ప్రభాతవార్త :**

జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజున ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేశారు.అనంతరం పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దారబోయిన నర్సింగ్‌యాదవ్,మాజీ ఉపసర్పంచ్ కొప్పుల మహేష్,ప్రభుత్వ స్కూల్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్,విద్యార్థినీ,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమహదేవస్వామి ఆలయంలో కామాక్షి దేవీ సహిత శ్రీచక్ర దేవతా ప్రతిష్ట



**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని గంగపేట్ శ్రీమహదేవస్వామి ఆలయంలో కామాక్షి దేవీ శ్రీచక్ర దేవతా ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు నిర్వహించారు. ఈ వేడుకల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ హాజరై ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ పిట్టల నరేష్, కార్యవర్గ సభ్యులు నరేష్, బీజేపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో "నమస్తే" కార్యక్రమం



**కోరుట్ల, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నమస్తే (యాంత్రిక పారిశుద్ధ్య పర్యావరణ వ్యవస్థ, జాతీయ చర్య) కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ ఫిబ్రవరి 19నుండి 25వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, పట్టణంలో ప్రతి ఒక్క డిస్లడ్జింగ్ ఆపరేటర్ నమస్తే కార్యక్రమంలో నమోదు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నమస్తేలో నమోదు చేసుకున్న వారికి ఉచిత హెల్త్ ఇన్సూరెన్స్, పీపీఈ కిట్లు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీ, జూనియర్ అకౌంట్ ఆఫీసర్ శివకుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, యూడీఆర్‌ఐ రాజశేఖర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క - సారలమ్మ జాతర పనుల ఏర్పాట్లను పరిశీలించిన తహశీల్దార్, ఎంపిడివో



**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో జరిగే సమ్మక్క - సారలమ్మ జాతర ఏర్పాట్లను సోమవారం సమ్మక్క - సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు స్థానికంగా ఏర్పాట్ల గురించి అల్లిమారి చెరువు దగ్గర భక్తులు స్నానాలు చేసుకొనుటకు వీలుగా కనీస సౌకర్యాలు, మరుగుదొడ్లు, క్లీనింగ్, చలువ పందిర్లు, త్రాగునీరు, ఇతర ఏర్పాట్లను తహశీల్దార్ బి. యాకన్న, ఎంపిడివో జీ. తిరుపతి పరిశీలించారు. జాతర నిర్వాహకులు ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపివో వాజీద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి. రాజేందర్, శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ డెవిడి శ్యామ్ రెడ్డి, వైస్ చైర్మన్ కొల్లూరి రాంచంద్రం, కమిటీ సభ్యులు కర్రె సంజీవ రెడ్డి, ఎంపిటిసి కారంగుల శ్రీనివాస్, సామడీల్లీ శంకర్, బైరి రవి, దొడ్డే శంకర్, స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## మిర్జంపేట్ సమ్మక్క సారలమ్మలో జాతర పనులు పూర్తి



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

మండలంలోని మానేరు నది తీరాన ఉన్న మీర్జంపేట గ్రామంలో వన దేవతలు అయిన సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు పూర్తి అయినట్లు జాతర నిర్వాహకులు అశోక్ తెలిపారు. 21 నుండి 24 వరకు జాతరకు అన్ని ఏర్పాట్లు మండల సుమారు ఏడు కిలోమీటర్ల దూరంలో జరిగే జాతరకు మండలంలోని ప్రజాలే కాకుండా జమ్మికుంట టేకుమట్ల వావిలాల నగరం మండలాల నుంచి రెండు లక్షల మంది భక్తులు వచ్చి మొక్కుబడులు చెల్లించుకుంటారు. గోదావరిఖని నుండే కాక జమ్మికుంట నుండి బస్సు సౌకర్యం ఉండడంతో భక్తులకు అసౌకర్యం కలగదని నిర్వాహకులు తెలిపారు.ఇటీవల కాలంలో తారపల్లి నుండి డబుల్ రోడ్డు కావడంతో జాతరకు వచ్చే భక్తులకు సులభమైంది. వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కాకుండా స్నాన ఘట్టాలు,మరుగుదొడ్డు విద్యుత్ దీపాలు మంచినీటి సౌకర్యం కలిగించినట్లు తెలిపారు. కమాన్ నుండి జాతర వరకు ఒక కిలోమీటర్ మట్టి రోడ్డు వేయించి చదును చేయించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు సహాయం తీసుకోనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## విద్యార్థులకు గంజాయి,డ్రగ్స్ పై అవగాహన కలిగించిన ఎస్సై శ్రీదర్



**జూలపల్లి,ప్రభాతవార్త :**

జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజున ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్థులతో మీటింగ్ ఏర్పాటు చేసి అందులో ముఖ్యంగా విద్యార్థులు గంజాయి,ఇతర మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోకూడదని,నేటి విద్యార్థులు భవిష్యత్తులో ఎంతో పెద్ద ఆఫీసర్లై దేశానికి మార్గదర్శకులు అవుతారని అలాంటివారు ఎలాంటి చెడుపోకడలకు పోకుండా తల్లిదండ్రులకు,గురువులను గౌరవిస్తూ కళాశాలకు,మండలానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థుల భవిష్యత్తు గురించి మాట్లాడుతూ వారికి సలహాలు,సూచనలు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా ట్రాఫిక్ నిబంధనల గురించి,షీ టీం గురించి,డయల్ 100 గురించి,ర్యాగింగ్ గురించి మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే పరీక్షలు చక్కగా చదివి వ్రాసి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి ఎస్సై శ్రీదర్‌తో పాటు సిబ్బంది రాజేష్,శ్రీనివాస్,పవన్,కళాశాల ప్రిన్సిపల్ లెక్చరర్లు పాల్గొన్నారు.

## ఎస్సై శ్రీధర్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**జూలపల్లి,ప్రభాతవార్త :**

జూలపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించినా శ్రీదర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు,అదేవిధంగా బిసి జాతీయ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు జెట్టి సతీష్,తువ్వ లింగయ్య,తువ్వ లింగయ్య, వేల్పుల గట్టయ్యలు ఎస్సై శ్రీదర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్,మాజీ ప్రధాన కార్యదర్శి కోరెపు సంపత్,ఈర్ల స్వామి,దాడి కుమార్,కన్నం సుమన్,పాల్గొన్నారు.

# పల్స్ పోలియో విజయవంతం చేయాలి

### ప్రతి చిన్నారికి రెండు చుక్కల పోలియో మందు వేయాలి

### జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

మార్చి 3 నుండి 5 వరకు జరుగనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి చిన్నారికి రెండు చుక్కల పోలియో మందును వేయడంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కల పోలియో డ్రాప్స్ 0 నుండి 5 సంవత్సరాల చిన్నారులకు తప్పనిసరిగా వేయాలని అన్నారు.3వ తేదిన బూత్ స్థాయిలో వేయడం జరుగుతుందని,4,5 తేదిలలో ఇంటింటికి తిరిగి చిన్నారులకకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 0-5 వయస్సు గల చిన్నారుల 91,234 మంది ఉన్నారని,వారం దరికి ఏ ఒక్కరు తప్పిపోకుండా పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయాలని అన్నారు.ఇందుకు గాను గ్రామీణ ప్రాంతంలో 432,పట్టణ ప్రాంతంలో 75 బూత్‌లను గ్రామీణ ప్రాంతంలో మొబైల్ టీంలు 17,పట్టణ ప్రాంతంలో 5 మొబైల్ టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని,పోలియో చుక్కలు వేసేందుకు 4 గురు చొప్పున 2,028 మందిని బూత్ స్థాయి టీంలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.210 హై రిస్క్ ప్రాంతాల్లో 1906 మంది చిన్నారులనుగుర్తించడం జరిగిందని తెలిపారు.3వ తేదిన జరిగే బూత్ స్థాయి పోలియో చుక్కలు ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో పాఠశాల విద్యార్థులచే ర్యాలీలు నిర్వహించాలని,రెండు రోజుల ముందు నుండి గ్రామాలలో టాంటాం ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు.అవసరమైన బ్యానర్లు,ప్రచార సామాగ్రిని ఏర్పాటు చేయాలని అన్నారు.జిల్లా సంక్షేమ శాఖ అధికారులు,అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు.మార్చి 1 నుండి 5వ తేది వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తు ఏర్పాట్లు




చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.మున్సిపల్ కమిషనర్ల పరిదిలో ఏర్పాటు చేస్తున్న బూత్‌లు ఇంటింటి పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొని వంద శాతం జరిగే విధంగా ఏర్పాట్లను పర్యవేక్షించాలనిఇ అన్నారు.ప్రయాణ సమయంలో ఉన్న చిన్నారులకు ఆయా బస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల బూత్‌లలో పిల్లలకు పోలియో చుక్కలు వేసే విధంగా ఏర్పాట్లు చేపట్టాలని జగిత్యాల,కోరుట్ల,మెట్‌పల్లి,ఆర్టీసి డిపో మేనేజర్లను ఆదేశించారు.ఇండియన్ మెడికల్ అసోసియేషన్,లయన్స్ క్లబ్ రోటరీ క్లబ్ స్వచ్ఛంద సంస్థలు సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీధర్,వివిధ శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రుక్మిణి కళ్యాణం



గొల్లపల్లి,ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో నిర్వహించిన శ్రీమత్భాగవతా ప్రవచనాలు ఎనగంటి రమాదేవి-రామ్మోహనరావు గార్లచే 12వ తేది నుండి 19వ తేది వరకు ప్రతి రోజు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు నిర్వహించారు.భగవతా ప్రవచనాల ముగింపు సోమవారం రోజు రుక్మిణి కళ్యాణం సందర్బంగా అనంతుల భూమయ్య-సువర్ణ దంపతులచే అన్నదానం నిర్వహించారు.ఈ సందర్బంగా రామ్మోహన్‌రావు మాట్లాడుతూ భాగవతంలో ధర్మం ఉంది.సత్య దర్శనం ఉంది దాన్ని నిర్మోహమాటంగా బోదించి మనిషిని సరైన మార్గం వైపు మల్లించే తత్త్వం ఉంది,ఎవరు భాగవతం వింటున్నారో లేక చదువుతున్నారో వారికి సత్యం పట్ల పూనిక కలుగుతుందని ఈశ్వరుడి పట్ల దృష్టి మరలుతుందన్నారు.భాగవతం విన్నవారు మాత్రమే సత్యాన్ని తేలికగా పట్టుకొగలుగుతారన్నారు.అదే సుఖ జీవనానికి తద్వారా మోక్షానికి మార్గమన్నారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ చార్యులు,భక్తులు,చాడ వెంకట రమణ,బొల్లం రమేష్,చాడ సత్తయ్య,కనుకుట్ల రాంరెడ్డిలు పాల్గొన్నారు.

## ఆకు మీద శివాజీ మహారాజ్ యొక్క చిత్రపటం గీచిన కవి

### సూక్ష్మ కళాకారుడు లి ఫ్ ఆర్టిస్ట్ గాలిపెల్లి చోళేశ్వర్ చారి



గొల్లపల్లి,ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలం రాఘవపట్నం చెందిన కవి,సూక్ష్మ కళాకారుడు,లీఫ్ ఆర్టిస్ట్ గాలిపెల్లి చోళేశ్వర్ చారి శివాజీ మహారాజ్ యొక్క చిత్రాన్ని ఆకుమీద చిత్రీకరించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శివాజీ మహారాజ్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు ఎందరికో ఆదర్శనైనటువంటి వ్యక్తి అని సువిశాలమైన భారతదేశాన్ని నిర్మించడంలో తన ధ్యేయంగా పెట్టుకున్నటువంటి వ్యక్తి శివాజీ మహారాజ్ ఒక కులానికో మతానికో చెందిన వ్యక్తి కాదని,స్త్రీల పట్ల ఎంతో గౌరవాన్ని కనబరుస్తూ వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన అటువంటి వారిని కఠినంగా శిక్షించినారు.ఆదర్శవంతమైన శివాజీ జీవితం నేటి యువత భారతదేశ పేరు,ప్రఖ్యాతలను పెంపొందించే విధంగా స్ఫూర్తిగా తీసుకునే వారికి అంకితం చేస్తున్నట్లు తెలిపారు.ఈ చిత్రాన్ని చిత్రించడం పట్ల మండల ప్రజలు,శివాజీ యూత్ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## మైక్రో బయాలజీ పుస్తకాన్ని ఆవిష్కరించిన చెట్‌పల్లి స్వప్న మస్రత్ బుతోల్



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాలలోని సాంఘీక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో మైక్రో బయాలజీ విభాగాధిపతిగా పనిచేస్తున్న చెట్‌పల్లి స్వప్న,ఫుడ్ సైన్స్ విభాగాధిపతిగా పనిచేస్తున్న మస్రత్ బుతోల్‌లు ఫ్రమ్ ఫామ్ టు టేబుల్ మైక్రోబియల్ ఇన్ఫ్లుయెన్సెస్ ఆన్ ఫుడ్ అనే పుస్తకాన్ని సంయుక్తంగా రచించి శనివారం రోజున హైదరాబాద్ పట్టణంలో వివిధ యూనివర్సిటి ప్రొఫెసర్ల చేతుల మీదుగా ప్రశాస్ పబ్లికేషన్స్ ముంబాయి వారు నిర్వహించిన కార్యక్రమంలో ఆవిష్కరించడం జరిగింది.ఈ పుస్తకం బిఎస్సీ మైక్రో బయాలజీ,బిఎస్సీ ఎమ్మెల్సీ ఫుడ్ సైన్స్ విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతుందని ప్రొఫెసర్లు వ్యాఖ్యానించడం జరిగింది.ఈ ఆవిష్కరణ పట్ల గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీలత,వివిధ విభాగాధిపతులు,జగిత్యాల జిల్లా పోపా సభ్యులు,ప్రొ.దిలీప్ జెఎన్టీయూ విశ్వవిద్యాలయం,కొక్కుల రాజేష్,చెట్‌పల్లి సుధాకర్,విజ్ఞాన్,డాక్టర్ రవికుమార్,శ్రీరామ్,సామంత్,పలువురు అభినందించారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురి మండల కేంద్రంలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం చత్రపతి శివాజీ 394వ జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ చత్రపతి శివాజీ ఒక యోధుడని,దేశం కోసం చేసిన తన త్యాగాన్ని కొనియాడారు.హిందూ సాంప్రదాయాన్ని రక్షించేందుకు ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు.అనంతరం యువకులు వందలాది మంది పలు వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించగా మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక సభ్యులు,మున్సిపల్ కౌన్సిలర్లు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం

### అగ్గిమల్ల గ్రామ శాఖ అధ్యక్ష,ఉపాధ్యాక్షుల నియామకం



గొల్లపల్లి,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అవిలయ్య ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నరసాపురం రవీంధర్,గొల్లపల్లి మండల అధ్యక్షులు గోవర్ధన్‌లు అగ్గిమల్ల గ్రామ శాఖ కమిటీ వేశారు.ఈ సందర్బంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామానికి చెందిన చలిగంటి శ్రీధర్‌ను తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షులుగా,అలాగే గంగాధర సునీల్‌ను ఉపాద్యాక్షులుగా నియమించినట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు.ఈ సందర్బంగా నియామకమైన శ్రీధర్,సునీల్ మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు,రాష్ట్ర కార్యదర్శి,మండల అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జీ చెవులమద్ది మల్లేష్,మండల ఉపాధ్యాక్షుడు శ్రీధర్,ప్రధాన కార్యదర్శి అంతడుపుల మధు,గొల్లపల్లి పట్టణ అధ్యక్షులు గంగాధర మధుసూదన్,రాపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు విజయ్,సదానందం,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్‌ను కలిసిన జిల్లా సంక్షేమ శాఖ అధికారి వాణిశ్రీ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా సంక్షేమ శాఖ అధికారిగా నూతనంగా నియామకమైన వాణిశ్రీ జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్‌లో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.వెంట కౌన్సిలర్‌లు కూతురు రాజేష్,కప్పల శ్రీకాంత్,పిట్ట ధర్మరాజు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను సన్మానించిన

కండ్లపల్లి అంబేద్కర్ సంఘ నాయకులు



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి గ్రామంలో భారతరత్న,భారత రాజ్యాంగ రూపకర్త డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించిన కండ్లపల్లి గ్రామ అంబేద్కర్ సంఘ సభ్యులు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రజితశేఖర్,జిల్లా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు దుమాల రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## పెద్దమ్మ పట్నాలకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని ఆహ్వానించిన ముదిరాజ్ సంఘ సభ్యులు

సారంగాపూర్,ప్రభాతవార్త :

మండలంలోని రేచపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘ సభ్యులు ఈనెల 26 నుండి మార్చి 01వ తారీఖు వరకు జరుగు పెద్దమ్మ తల్లి పట్నాల జాతరకు రావాల్సిందిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు చెన్నవేణి రాజేశం,అన్నవేణి నరేష్,చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



### ఎంపి అర్వింద్‌పై అసత్య ప్రచారాలతో

## కరపత్రాలను దినపత్రికలలో పంపిణీ చేయడం దిగుజారుడు చర్యే

**-కరపత్రాల పంపిణీ వెనుక ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తమ్ముడు జీవన్‌రెడ్డి హాస్తం**

**-బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్**



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్‌పై అసత్య ప్రచారాలతో కరపత్రాలను దినపత్రికలలో పంపిణీ చేయడం దిగుజారుడు చర్యేనని...కరపత్రాల పంపిణీ వెనుక ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తమ్ముడు జీవన్‌రెడ్డి హాస్తం ఉందని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్ ఆరోపించారు. సోమవారం పట్టణంలోని వాసవి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొందరు ఎంపి అర్వింద్‌పై కరపత్రాల పంపిణీ వెనుక ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తమ్ముడు దేవేంధర్‌రెడ్డి హస్తం ఉందని ఇది రాజకీయ లబ్ధికోసం చేసిందేనని విమర్శించారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి 45సం.ల రాజకీయ చరిత్ర ఉందని ఎన్నిసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేశారాని ఇన్నేళ్ళు అధికారంలో ఉండి వివిధ పదవులలో ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉండి రైతుల కోసం చేయని పనిని కొడుకు వయస్సు ఉన్న ఎంపి అర్వింద్ చేసి చూయించాడాని పేర్కొన్నారు. చెరుకు రైతుల కోసం జీవన్‌రెడ్డి ఏం చేశారాని? చెరుకు ఫ్యాక్టరీలను మూసివేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, పసుపు రైతుల కోసం ఇన్ని ఏళ్ళు మీకు, మీ పార్టీకి చేతకానిది ఒక్కసారి గెలవగానే నీ కొడుకు వయస్సున్న ఒక ఎంపి చేసి చూపెట్టడాని తెలిపారు.ఇంకా రెండేళ్ళకు పైగా ఎమ్మెలీ స పదవి ఉందని ఇంకా ఎంపిగా నిలబడతా అంటున్నావ్...నిలబడితే నిలబడు నీ పార్టీ నీ ఇష్టం...కానీ ఇలా చిల్లర వ్యవహారాలు చేసుడేంది అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని ప్రశ్నించారు. ఇటీవల బిజెపిలో సస్పెండ్ అయిన వాళ్ళను, పార్టీ వ్యతిరేక కాలపాలు చేసెటోళ్ళ మాటలు విని దిష్టిబొమ్మ దగ్ధం చేయించి కేసులు పెట్టమని వాళ్ళకి మీ తమ్ముడు హామీ ఇచ్చుడేందని ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీని పెంచింది అర్వింద్ ధర్మపురి...మీకు మింగుడు పడకపోతే అది మీ సమస్య. ఈ ప్రాంతంలో 200 మంది చిన్నారుల ప్రాణాలను కాపాడింది అర్వింద్ ధర్మపురియేనని తెలిపారు. సేవా భావం లేని పార్టీ మీది...బూత్ స్థాయి కార్యకర్తలు మృతి చెందినా, మంచి చెడు కార్యక్రమాలైనా కార్యకర్తల వెంట నిలబడేది ధర్మపురి అర్విందేనని తెలిపారు. ఎంపిగా అర్వింద్ ఇక్కడ ఈజీగా గెలుస్తాడు ఇది జీర్ణించుకోలేక నీకు ఇంకా రాజకీయ ఆకలి చావక ఇలాంటి పనికిమాలిన పనులు చేయిస్తున్నావ్ అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని ఎద్దేవా చేశారు. ఇలా చేసినందుకు ఎక్కడైనా నీవు కనబడితే ఎంపి అర్వింద్ వంగి నీ దగ్గర ఆశీర్వాదం తీసుకుంటాడాని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తిని శంకర్‌గౌడ్, బొడ్ల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసం ఎంపి అర్వింద్‌పై అసత్య ప్రచారాలు మానుకోవాలి

**-పార్టీ క్రమశిక్షణకు కార్యకర్తలు కట్టుబడి ఉండాలి**

**-బిజెపి సీనియర్ నాయకుడు, డా.చిట్నేని రఘు**



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**

రాజకీయ లబ్ధి కోసం నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్‌పై ప్రతిపక్ష నేతల కుట్రలతో కొందరు చేస్తున్న ప్రచారాలు మానుకోవాలని బిజెపి సీనియర్ నాయకుడు, డా.చిట్నేని రఘు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆదేశాలు, క్రమశిక్షణకు కార్యకర్తలు కట్టుబడి ఉండాలన్నారు. క్రమశిక్షణ రాహిత్యానికి ఎటువంటి చోటు కల్పించకూడదన్నారు. నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయని, మరోవైపు నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో బిజెపి పార్టీ బలమైన శక్తిగా తయారైందన్నారు. జగిత్యాల, కోరుట్ల నియోజకవర్గాలలో ఎంపి అర్వింద్‌కి నేతృత్వంలో బిజెపి నిర్ణయాత్మక శక్తిగా ఎదిగిందన్నారు. ఎంపి అర్వింద్‌పై ప్రతిపక్ష నేతల కుట్రల వల్ల అసత్య ప్రచారాలు జరుగుతున్నాయన్నారు. ఇట్టి అసత్య ప్రచారాలను పార్టీ కార్యకర్తలు, నాయకులు ధీటుగా ఎదుర్కొవాలన్నారు. ఎంపి అర్వింద్‌ను గాని, బిజెపి పార్టీని గాని బలహీనపరచడానికి అసత్యపు ప్రచారాలకు పాల్పడితే మరింత బలప డటం ఖాయమన్నారు. పార్టీ అధిష్టానం ఏది నిర్ణయించినా పార్టీ నిర్ణయాలకు ప్రతి కార్యకర్త కట్టుబడి ఉంటారాన్నారు. ఎంపి అర్వింద్ రాజకీయ చతురత వల్లనే గతంలో నిజామాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో కాషాయ జెండాను ఎగురవేసిన విషయం తెలిసిందేనన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం మరోమారు బిజెపి సత్తాను చాటి కాషాయ రెపరెపలు చూపిస్తామని, ఇప్పటికైనా ఎంపి అర్వింద్‌పై దుష్ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.

## 12వ వార్డు అభివృద్ధి పనులకు 50లక్షల నిధులు మంజూరు



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**

పట్టణంలోని 12వ వార్డు కౌన్సిలర్ ఫర్జానాబేగం, కాంగ్రెస్ నాయకుడు ఎండి షాకీర్ వార్డులో సిసి రోడ్డు, మురికి కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రి డి.శ్రీధర్‌బాబుకు చేసిన విజ్ఞప్తి మేరకు జిల్లా మంత్రి ఉత్తమ్‌కుమార్‌కు ఐప్యారస్ చేయడంతో జిల్లా మంత్రి రూ.50లక్షలు నిధులు మంజూరు చేస్తూ కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు ఎంపి షాకీర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్డు, డ్రైనేజి కాలువ నిర్మాణం చేపట్టి వార్డును అభివృద్ధి పథంలో ఉంచుతానని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ఖచ్చితంగా రాష్ట్రం అభివృద్ధి దిశలో కొనసాగుతుందని తెలిపారు.

## చత్రపతి శివాజీ జయంతి శోభాయాత్ర

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

చత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం స్థానిక మడేళ్వర స్వామి ఆలయం ఎదురుగా చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి దజారోహణ చేసి అనంతరం శోభాయాత్రను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ యువసేన నాయకులు బిజెపి సీనియర్ నాయకులు ముదిగంటి రవీంధర్‌రెడ్డి,ఉమా,అంకార్ సుధాకర్,లింగంపేట్ శ్రీనివాస్,వీరబత్తిని రాజమల్లయ్య,ఠాకూర్ విద్యాసింగ్,విశ్వహిందూ పరిషత్ నాయకులు అరుణ్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

**ఇబ్రహీంపట్నం / మల్లాపూర్ - ప్రభాతవార్త :**



ఇబ్రహీంపట్నం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వేములకుర్తి, గోధూర్, వర్షకొండ గ్రామాలలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని విశ్వహిందూ పరిషత్ సభ్యుల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ర్యక్రమంలో నాయకులు, విహెచ్‌పి సభ్యులు పాల్గొన్నారు

.ల్లాపూర్‌లో... ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మల్లాపూర్ మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ భజరంగ్‌దళ్‌ల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి మండల ఉపాధ్యక్షుడు చిలివేరి నవీన్, భజరంగ్‌దళ్ మండల కన్వీనర్ బండి జైపాల్, భజరంగ్‌దళ్ కార్యకర్తలు పల్లి మధు, ఎట్టెం మహేంధర్, గాండ్ల మణికంఠ, సంపత్, కాశారంభూమరెడ్డి, కుంట రాజేంధర్, రాజశేఖర్, శేఖర్, కైరా ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు

ొత్తదాంరాజ్‌పల్లిలో...

మండలంలోని కొత్తదాంరాజ్‌పల్లి గ్రామంలో శివాజీ కమిటి ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార య్రక్రమంలో కమిటి సభ్యులు బెజ్జారపు సంతోష్, శ్రీధర్, శ్రీనివాస్, నవీన్, నారాయణ, రాంచందర్, దినేష్, సాగర్, ప్రభాకర్, మాజీ సర్పంచ్ గంగారాం, మాజీ బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలోని 8వ వార్డులో కొత్తపెల్లి ఏరియాలో సిసి రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ సాయి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఈ మేరకు కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ సిసి రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావుకు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాగా సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కావడం పట్ల గ్రామస్థులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖఅధ్యక్షుడు ఎలాల రాజేష్, ఎంపిటిసి మైస లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు ప్రణయ్, చిన్నారెడ్డి, ఇట్టెడి రెడ్డి, రాజేశం, పిఎసిఎస్ డైరెక్టర్స్ రంజిత్‌రెడ్డి, కంది బుచ్చిరెడ్డి, కాటిపెల్లి నారాయణ, బర్ల మల్లేస్, మోహన్, హన్మంత్‌రెడ్డి, రాజేంధర్, ముత్యంరెడ్డి, దాసరి మధు, తదితరులు పాల్గొన్నారు.

### ఎంపి అర్వింద్‌కు వ్యతిరేకంగా కరపత్రాల పంపిణీ

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**




నిజామాబాద్ ఎంపి అర్వింద్ ధర్మపురికు వ్యతిరేకంగా పట్టణంలో పలు దినపత్రికలలో కరపత్రాలను పెట్టి సోమవారం పంపిణీ చేశారు. ఇట్టి కరపత్రంలో 'ఎంపిగా నియంత ధర్మపురి అర్వింద్ వద్దు , కళ్ళకు పెట్టుకున్న కూలింగ్ అద్దాలు తీయడు. ప్రజలను చూడడు. కారు నుండి దిగడు. ప్రజలతో మాట్లాడడు. ఇంత అహంకారి నియంత అయిన ధర్మపురి అర్వింద్ నిజామాబాద్ ఎంపిగా వద్దు అని కృష్ణమాచారి, గంగాధర్, శ్రీనివాస్, రమేష్ అనే వ్యక్తుల పేర్లతో ప్రింట్ చేయబడి ఉంది.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకుడు చెర్లపల్లి ఆనంద్‌గౌడ్



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**

పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు చెర్లపల్లి ఆనంద్‌గౌడ్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి హైదరాబాద్‌లో గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్, కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావుల సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు ఆనంద్‌గౌడ్‌కు కాంగ్రెస్ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులున్నారు.

## ధైర్య సాహసాలకు,వీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ

**పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



జగిత్యాల రూరల్ మండలం గుట్రాజ్‌పల్లిలో చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక నాయకులు,శివాజీ ఉత్సవ కమిటీ సబ్యులతో కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు.వీరత్వానికి మారుపేరు శివాజీ,తమ హక్కుల సాధన కోసం పోరాటంచేసిన పోరాట యోధుడు,మోఘలు సామ్రాజ్య వాదాన్ని ఎదురించి,నిలబడిన శివాజీ జీవితం అందరికీ ఆదర్శ ప్రాయమన్నారు జీవన్‌రెడ్డి.గుట్రాజ్‌పల్లి రామాలయం నిర్మాణానికి నిధులు పూర్తిస్థాయిలో కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# గ్రామ పంచాయితి కార్మికుల పెండింగ్ జీతాలను చెల్లించాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః

గ్రామ పంచాయితి కార్మికుల పెండింగ్ జీతాలను చెల్లించాలని జిల్లా పంచాయితీ అధికారి వీర బుచ్చయ్యకు సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోడం రమణ మాట్లాడుతూ గ్రామాలను పచ్చదనం పరి శుభ్రంగా ఉంచడం కోసం అహర్నిశలు ఎంతో కష్టపడి పని చేస్తూ సేవలందిసున్న గ్రామపంచాయితి సిబ్బందికి చాలా గ్రామలలో నెలల తరబడి జీతాలు బకాయిలు ఉన్నాయని అన్నారు.వేతనం తక్కువగా పని చేస్తున్న గ్రామపంచాయితీ సిబ్బందికి నెలల తరబడి జీతాలు రాకపోవడంతో ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ అప్పులు చేస్తు కుటుంబంలో పోషించుకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గ్రామాలలో అపరిశుభ్రతను తొలగించడం కొరకు నిత్యం దుమ్ము ధూళి ముసురులో పని చేస్తున్న గ్రామపంచాయితి కార్మికులు గ్రామలలో ఇవ్వవలసిన సబ్బులు నూనెలు బట్టలు ఇవ్వకపోవడంతో కార్మికులు అనారోగ్యం గురి కావడం జరుగుతుందని అన్నారు. వేంటను పెండింగ్ జీతాలను అందించాలని కోరారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గణేష్, నర్సయ్య, మల్లయ్య, కృష్ణవేణి, అంజయ్య, మహేష్, రవీందర్, రాములు , తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుల సర్టిఫికెట్లపై ఎమ్మార్వో, కలెక్టర్‌కు ఫిర్యాదు



రామడుగు ప్రభాతవార్త: మండలంలోని వెలిచాల గ్రామంలో సాదుశెట్టి కులానికి చెందినవారు (బేడ బుడి జంగాల మంటూ) తప్పుడు కుల దృవీకరణ పత్రాలు పొందడానికి ప్రయత్నం చేస్తున్నారని సోమవారం వెలిచాల గ్రామానికి చెందిన దళిత సంఘాల నాయకులు, యువకులు కలిసి మండల ఎమ్మార్వోకు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వెలిచాల గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు దళిత సంఘాల నాయకులు ర్యాలీతీశారు. 2014 లో ఇదేవిధంగా ఎస్సీ సర్టిఫికెట్లు మంజూరు చేస్తే అప్పటి ఎమ్మార్వో ఈ సర్టిఫికెట్లను రద్దు చేసారని గుర్తు చేశారు. మరల సాదుశెట్టి కులానికి చెందినవారు బేడ బుడగ జంగాలుగామార్చుకుంటూ ఎస్సీ సర్టిఫికెట్ పొందాలని చూస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత సంఘ నాయకులు కోరారు.

## ఆల్ఫోర్స్ విద్యార్థులకు అవార్డుల పంట



రామడుగు ప్రభాతవార్త: మండలంలోని గోపాల్ రావుపేట గ్రామంలోని ఆల్ఫోర్స్ పాఠశాల విద్యార్థులకు అవార్డుల పంట పండింది. శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ మ్యాథమెటిక్స్ సైన్స్ విభాగంలో నిర్వహించిన ప్రతిభ పరీక్షల్లో నాల్గవ తరగతి కి చెందిన జి ఆరాధ్య రాష్ట్రస్థాయిలో ఆరో ర్యాంకు, జిల్లా స్థాయిలో 8వ తరగతి చదువుతున్న సంకిటి వర్ధన్ రెడ్డి టాపర్లుగా నిలిచారు. కదారి రేణుశ్రీ ఎం ఆద్విక జిల్లాస్థాయి ర్యాంకులు సాధించారు. కన్సోలేషన్ బహుమతులను పలువురు విద్యార్థులు అందుకున్నారు. ఈ అవార్డులను రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ రవీంద్ర భారతిలో లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ చేతులమీదుగా విద్యార్థులకు అవార్డులను అందించారు. ఫౌండేషన్ సంస్థ చైర్మెన్ అమరేశ్వర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను విద్యా సంస్థల చైర్మెన్ డా. నరేందర్ రెడ్డి అభినందించారు.

## ముమ్మరంగా సమ్మక్క జాతర ఏర్పాట్లు

పాలకుర్తి, ప్రభాత వార్త: పాలకుర్తి మండలంలోని రానాపూర్ లో సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాలు రానాపూర్ లో కూడా ఘనంగా నిర్వహిస్తారు. జాతర కమిటీ నాయకులు పనులను పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కాగా జాతర పనుల కోసం కన్నాలకు చెందిన మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు అరుకాల సతీష్ 10వేల రూపాయల విరాళాన్ని అందించారు.



## విద్యార్థులు ప్రాథమిక దశ నుండే విజయాలపై దృష్టి సారించాలి




మల్యాల, ప్రభాత వార్త: విద్యార్థులు ప్రాథమిక దశ నుండే విజయాల పట్ల దృష్టి సారించాలని, తద్వారా సమాజానికి తోడ్పడాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల ఆల్ఫోర్స్ మినిస్ట్రీ పాఠశాలలో టెన్త్ విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఎప్పటికప్పుడు సృజనాత్మకంగా పట్టుదల, ఆత్మవిశ్వాసంతో, ఉత్తేజంతో ముందుకు వెళ్లాలని అన్నారు. ఎటువంటి ఒత్తిళ్ళకు లోను కాకుండా విద్యార్థులు పరీక్షల్లో అద్భుతమైన ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఏవో తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముత్యంపేటలో ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ



మల్యాల, ప్రభాత వార్త: మల్యాల మండలం ముత్యంపేటలో ఛత్రపతి శివాజీ సేవా సమితి ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా సోమవారం శివాజీ విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శ్రీనాథ్, ఎంపిటిసి సామల రేణుక, వైద్యులు మర్రి శేఖర్ రెడ్డి తో పాటు ఛత్రపతి సేవ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

-- మల్యాలలో బైక్ ర్యాలీ....

ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా అంగడి బజార్ నుండి ఒర్రెగడ్డ వరకు సోమవారం సాయంత్రం బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఒర్రెగడ్డ కల్వర్టు వద్ద గల ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## పంచాయతీ కార్యదర్శిపై ఎంపిడివో కు ఫిర్యాదు



మల్యాల, ప్రభాత వార్త: మల్యాల మండలం లంబాడిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి శౌర్య పై తాళ్ళ హరినాథ్ సోమవారం మల్యాల ఎంపిడివో కి ఫిర్యాదు చేశారు. లంబాడిపల్లిలోని బుడిగజంగంపల్లిలో ఏడాది క్రితం 3 లక్షలతో గ్రామపంచాయతీ నిధులతో ఇచ్చిన తీర్మానం ప్రకారం పనులు పూర్తి చేశానని, అట్టి బిల్లు డబ్బులను ఇవ్వడానికి ఎన్నోసార్లు తిరిగితే అందులో 1 లక్ష బిల్లుకు గ్రామ కార్యదర్శి తన వద్ద ఇప్పటికే 15వేల రూపాయల ఇచ్చినాని, మిగతా బిల్లు చెల్లించడానికి ఎంపివో కు తనకు 50వేలు కావాలని వేధిస్తున్నాడని ఆరోపిస్తూ హరినాథ్ మల్యాల ఎంపిడివో స్వాతికి కార్యదర్శి పై ఫిర్యాదు చేశారు.

-- రెండో రోజుల్లో విచారణ జరిపిస్తాం.... ఎంపిడివో స్వాతి

కాగా ఈ విషయమై ఎంపిడివో ను వివరణ కోరగా ఫిర్యాదు వచ్చింది వాస్తవమేనని, ఈ విషయంలో రెండు రోజుల్లో విచారణ పూర్తి చేసి రిపోర్ట్ ఇవ్వాల్సిందిగా ఎంపివో ను ఆదేశించినట్లు తెలిపారు.



## ఘనంగా ఛత్రపతి శివాజి జయంతి వేడుకలు



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః సిరిసిల్ల పట్టణంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా హిందు ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఛత్రపతి శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైశ్యభవన్ నుండి పెద్ద బజార్, వేంకటేశ్వర టేంపుల్, గాంధిచౌక్, అంబేద్కర్ చౌక్ మీదుగా శోభాయాత్రను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, నవీన్,వంగ అనిల్ పత్తిపాక సురేష్, హిందు ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్ కార్యాలయంలో అవినీతి అక్రమలపై చర్యలు తీసుకోవాలి

బిజేపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్‌లో అవినీతి అక్రమలపై చర్యలు తీసుకోవాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గౌతమికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్‌లో టౌన్ ప్లానింగ్ లైసెన్స్ కల్గిన 16 మందికి ఒకరి లైసెన్స్ కలిగిన వ్యక్తి మాత్రమే అనుమతుల ఇవ్వడం జరుగుతుందని,మిగత వారివి వివిధ కారణలతో రిజెక్ట్ చేయడం జరుగుతుందని అన్నారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎనగంటి నరేష్, శ్రీహరి,సదానందం, శ్రీనివాస్, వేంకటేశ్వర్లు,సురేష్, సత్యనారయణ, సత్యం, రవితేజ, కోడం రవి, మల్లేశం, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## హరిపురంలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



ఓదెల, ప్రభాత వార్త: ఓదెల మండలం హరిపురం గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను గ్రామ తాజా, మాజీ సర్పంచ్ గుండేటి మధు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హిందూ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన మీదుందని, యువత ఎప్పుడు ముందంజలో ఉండి ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ హిందూ ధర్మాన్ని కాపాడుతూ యువత ఎప్పుడు ముందు ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివాజీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి యూత్ అధ్యక్షులు జంగం సతీష్, ఈద హరీష్, గుండేటి అరవింద్, గ్యారబోయిన మహేష్, గుండేటి మహేందర్, గంధం ప్రవీణ్, కాసారపు మహేష్, ఈద అరుణ్ కుమార్, బుడిగ గుణవంతు, కంది శేఖర్, పూరేళ్ళ సాయి, ప్రణయ్, గారవేణి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పర్సనల్ డిపార్ట్‌మెంట్ విషయాలపై సమీక్షించిన జిఎం పర్సనల్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి జిఎం పర్సనల్ (ఐఆర్‌పిఎం) కార్పొరేట్ బి.హనుమంత రావు ఆర్జీ 1 ఏరియా పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులతో పర్సనల్ విభాగంకు సంబంధించి పలు విషయాల గురించి సమీక్ష సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిఎం పర్సనల్ మాట్లాడుతూ ముందుగా ఆర్జీ 1 ఏరియా కార్మికులకు సంబంధించి విద్య, వైద్య సౌకర్యాలు, క్యాంటీన్ల స్థితి తదితర అంశాల గురించి చర్చించారు. ప్రమోషన్స్, టర్మినల్ బెనిఫిట్స్, పిఎఫ్, పెన్షన్ సంబంధిత సమస్యలు, ట్రాన్స్‌ఫర్, విధులకు గైర్హాజరు అవుతున్న కార్మికులకు సంబంధించిన కౌన్సెలింగ్ వివరాలు, సిఎంపిఎఫ్ నామినేషన్స్, కారుణ్య నియామకాలు, క్వార్టర్ అలాట్‌మెంట్, కోర్టు కేసుల వివరాలు, బదిలీలక సంబంధించిన తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో పర్సనల్ ఎజిఎం సిహెచ్.లక్ష్మినారాయణ, డిప్యూటీ పర్సనల్ మెనేజర్ నరేన్ చక్రవర్తి, సూపర్ బజార్ మెనేజర్ ప్రకాష్, సీనియర్ పిఓలు బంగారు



సారంగపాణి, శ్రావణ్ కుమార్, సంక్షేమాధికారులు హనుమంత రావు, గణేష్, రవీందర్, ఇక్బాల్ షరీఫ్, ఫిరోజ్ ఖాన్ తదితరులున్నారు.

# పేదింటి ఆడపడుచులకు ఆసరాగా కళ్యాణలక్ష్మి

**- కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**







**కోనరావుపేట,ప్రభాతవార్త:** పేదింటి అన్ని వర్గాల ఆడపడుచుల ఆసరాగా కళ్యాణ లక్ష్మి పథకం నిలుస్తుందనీ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం కోనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన విచ్చేసి,ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం పని చేస్తుందన్నారు. వేములవాడ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలుపుతామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీల్లో,ఇప్పటికే రెండు హామీలను అమలు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం సంక్షేమ రంగాన్ని ఒక వైపు, అభివృద్ధిని మరోక వైపు చేస్తూ పాలన సాగిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడం లక్ష్యంగా పని చేస్తుందన్నారు. అందులో భాగంగా మండలంలోని 28 గ్రామాలకు చెందిన 95 మంది ఆడపడుచులకు ఒక్కొక్కరికి రూ.లక్ష 116ల చొప్పున చెక్కును అందజేయడం జరిగిందన్నారు. మండలాన్ని విడుతల వారిగా అభివృద్ధి చేసుకుందామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పరిపాలన అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌ప్రకాష్‌రావు, వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత, ఎంపీటీసీలు కాశవేణి మమత, యాస్మిన్ పాషా, చారీ,మంజుల, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా,కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్‌రెడ్డి, నాయకులు చేపూరి గంగాధర్, బొర్ర రవీందర్, గొట్టె రుక్మిణి, నాగండ్ల భూమేష్,ఎల్లయ్య,తాళ్లపల్లి ప్రభాకర్, గోపాల్,రవీందర్‌రెడ్డి, నాయిని ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పార్లమెంట్ గడ్డపై గులాబీ జండా ఎగురాలి

**- కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి**
**- విదేశి దండయాత్రను తిప్పికొట్టిన ఛత్రపతి శివాజి**
**- మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్‌కుమార్**

**గంగాధర,ప్రభాతవార్త:** కాగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరుగ్యారెంటీలు అమలు చేయాలని కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు.గంగాధర మండలం గట్టుభూత్కూర్ గ్రామంలో బిఆర్ఎస్ ముఖ్యనాయకులతో సమావేశం అయి మాట్లాడారు.నీళ్ళు,నిధులు నియమాకాలు కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణా ఆగం చేయవద్దని అన్నారు. 420 హామీలు అమలు చేసెంత వరకు ఊరుకునేది లేదన్నారు.కొట్లాడి కరీంనగర్ స్మార్ట్ సిటికోసం వెయ్యి కోట్లు తెచ్చామని అన్నారు.బిఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం రైతులకు దాన్యం కొనుగోలులో క్వింటాళుకు 5వందల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా 15వేల ఇవ్వాలని అన్నారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేణి నవీన్‌రావు,,వైస్‌ఎంపిపి రాజగోపాల్‌రెడ్డి,మాజీ సర్పంచ్ విజేందర్‌రెడ్డి,ద్యావ మబధుసూధన్‌రెడ్డి, నాగిశేఖర్, దామోధర్, సురేందర్‌పాల్గొన్నారు.



**విదేశి దండయాత్రను తిప్పికొటడ్డడంలో శివాజి పాత్ర కీలకం ..** భారతదేశం నుండి విదేశి దండయాత్రను తిప్పికొట్టడంలో ఛత్రపతి శాజి పాత్ర కీలకమని తన ద్వారా పాఠాలు నేర్చుకోవచ్చని మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. శివాజి జయంతి ఉత్సవాలలో బాగంగా గంగాధర మండలం గట్టుభూత్కూర్ గ్రామంలో పాల్గొన్నారు. ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేశారు. భారతదేశ సంస్కృతి, జీవన విధానాలపై పోరాటం చేశారని అన్నారు.

# మంథనిలో నూతన వ్యవసాయ కార్యాలయం భవనానికి నిధులు కేటాయించండి

**- కలెక్టర్‌ను కోరిన ఎంపిపి కొండ శంకర్**

**మంథని - ప్రభాతవార్త:** డివిజన్ కేంద్రమైన మంథనిలోని వ్యవసాయకార్యాలయం భవనం శిథిలావవస్థకు చేరుకుని రైతులకు, ఉద్యోగులకు ఇబ్బంది కరంగా ఉందని ఇక్కడ నూతన భవన నిర్మాణానికి అవసరమైన నిదులు కేటాయించాలని జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్‌ఖాన్‌ను మంథని ఎంపిపి కొండ శంకర్ కోరారు. సోమవారం తాహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించారు. మంథనిలో నూతన వ్యవసాయ కార్యాలయం భవన నిర్మాణం కోసం తాము మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లామని అదేవిధంగా జిల్లా కలెక్టర్ ద్వార నిధులు మంజూరుకు సహకరించాలని ఆయన కోరారు. దీనిపైన కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు ఎంపిపి తెలిపారు. ఆయన వెంట వైస్ ఎంపిపి కొమ్మిడ స్వరూప్‌రెడ్డి ఉన్నారు.



# జపాన్ హాస్పిటాలిటీ రంగంలో ఉద్యోగాలకై అర్హత గల అభ్యర్థులకు ఫిబ్రవరి 20న రెండవ స్క్రీనింగ్ పరీక్ష

**- జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జపాన్‌లో హాస్పిటాలిటీ రంగంలో పని చేసేందుకు హోటల్ మెనేజ్మెంట్ సిబ్బందికి శిక్షణ, ఉద్యోగాలకై అర్హత గల అభ్యర్థులకు ఫిబ్రవరి 20న జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్, శంషాబాద్, హైదరాబాద్‌లో రెండవ స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టామ్ కామ్ హాస్పిటాలిటీ అభ్యర్థులకోసం స్క్రీనింగ్ ప్రక్రియను నిర్వహించి, మొదటి బ్యాచ్ శిక్షణను ఫిబ్రవరి 20 నుంచి జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ శంషాబాద్‌లో ప్రారంభిస్తుందని, రెండో బ్యాచ్ అభ్యర్థుల ఎంపి కోసం ఫిబ్రవరి 20న జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్‌లో మరో స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించడంజరుగుతుందని, పరిమితి సీట్లలో అందుబాటులో ఉన్నాయని, నమోదుచేసుకునేందుకు టామ్ కామ్ హెచ్‌ఆర్ మెనేజర్ సెల్ నెంబర్ 8125251408 నందు సంప్రదించాలని, లేదా వెబ్ సైట్‌ను సందర్శించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# పల్స్ పోలియో కార్యక్రమం విజయవంత చేయాలి

**అదనపు కలెక్టర్ గౌతమి**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** పల్స్ పోలియో కార్యక్రమం జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పూజారి గౌతమి అన్నారు. సోమవారం సమీకృత కార్యలయంలో పల్స్ పోలియో నిర్వహణపై వైద్య,ఐసిడిఎస్, మున్సిపల్, పంచాయితీ రాజ్, సెస్, లయన్స్,రోటరీ క్లబ్ జిల్లా సంక్షేమ శాఖ వివిద శాఖల అధికారులతో సమిక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వచ్చే నెల 3వ తేది నుండి 5వ తేది వరకు నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో అని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని అన్నారు. ప్రతి స్కూల్ ప్రార్ధనలో సమయంలో మున్సిపల్ గ్రామపంచాయితీ చెత్త సేకరించే సమయంలో వాహనాలపై ప్రచారం చేయాలని అదేశించారు.మహిళ సంఘాల సిబ్బందికి అంగన్వడిలకు వచ్చే తల్లులకు బాధ్యులు అవగాహన కల్పించాలని సూచించారు.బస్టాండ్ మార్కెట్ ఇతర రద్ది ప్రాంతల్లో పోస్టర్లు బ్యానర్లు పెట్టేందుకు పల్స్ పోలియో చుక్కలు వేసే రోజుల్లో వైద్య సిబ్బందికి టోపిలు అహార పదార్థలు ఇచ్చేందుకు రోటరి లయన్స్ క్లబ్ బాద్యులు సహకరించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు అందరికి అవగాహన కల్పించాలని అన్నారు. ఇటిక బట్టిల ఇతర పనులు చేసే కూలీల పిల్లలకు కూడా పోలియో చుక్కలు వేసేలా కార్యచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు.100 శాతం విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఐదేండ్లలోపు వయసు ఉన్న పిల్లల తల్లిదండ్రుల తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. జిల్లాలో ఐదేండ్లలోపు మొత్తం 44770 మంది ఉన్నారని జిల్లాలో 394 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇంచార్జి డిఎంహెచ్‌వో రజిత, డిప్యూటి డిఎంహెచ్‌వో శ్రీరాములు, డిపివో బుచ్చయ్య, ప్రోగ్రామ్ అధికారి నయిమా, సిడిపివో ఎల్లయ్య, అలేఖ్య, మున్సిపల్ ఈఈ ప్రసాద్, పద్మజ, అయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ పూజారి గౌతమి**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పూజారి గౌతమి అధికారులకు సూచించారు.సోమవారం సమీకృత కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 37 దరఖాస్తులను అదనపు కలెక్టర్ గౌతమి స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను త్వరగతిన పరిష్కరించాలని అన్నారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమానాయక్, సిరిసిల్ల ఆర్డివో అనందర్‌కుమార్,వేములవాడ అర్డీవో మధుసూదన్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**- ప్రజావాణి కార్యక్రమానికి 186 అర్జీలు - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, ప్రభాతవార్త:** ప్రజావాణి అర్జీలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పేదలకు బాసటగా నిలవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. దీనికి జిల్లా స్థాయి అన్ని విభాగాల అధికారులు, మండల అధికారులు హాజరయ్యారు. కలెక్టరు సమస్యలు వింటు బాధితులు అందజేసిన అర్జీలను స్వీకరించారు. కొన్ని అర్జీలను అప్పటికప్పుడే తక్షణం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి 186 మంది వివిధ సమస్యలపై కలెక్టర్‌కు అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణి దరఖాస్తులపై నిర్లక్ష్యంగా ఉండవద్దని, ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అక్రమ నిర్మాణం నిర్మాణాలపై కూడా అధికారులు దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణిలో మొత్తం 186 ఫిర్యాదులను స్వీకరించారు. ఇందులో కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 27, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయానికి 12, కరీంనగర్ ఆర్డిఓ కార్యాలయానికి 16,



కరీంనగర్ రూరల్ తహసిల్దార్ కార్యాలయానికి 12, వారధి సొసైటీ కార్యలయానికి 6 ఫిర్యాదులు రాగా మిగిలిన శాఖలన్నింటికి కలిపి 96 ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, ఆర్డిఓ మహేశ్వర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలను ఆదరించాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** నేతన్నలకు ఉపాధి కల్పించేందుకు చేనేత వస్త్రాలను అందరూ ఆదరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. కరీంనగర్ కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్‌ను చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా అన్ని రకాల చేనేత ఉత్పత్తులను కలెక్టర్‌కు చూపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. చేనేత వస్త్రాలు చాలా బాగున్నాయని పేర్కొన్నారు. ఉపాధి కోసం చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రతి సోమవారం అధికారులందరూ చేనేత వస్త్రాలు ధరించేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. దీంతోపాటు ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి సందర్భంగా చేనేత వస్త్రాల స్టాళ్లను ఏర్పాటు చేసుకొని విక్రయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో



హ్యాండ్లూమ్స్ ఏడి చరణ్‌తో పాటు చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీకి గ్రహణం వీడేదెప్పుడో ?

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలోని వివిధ గ్రామాల్లో బతుకమ్మ చీరల పంపిణీకి పట్టిన గ్రహణం ఇకనైనా వీడదా అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అక్షరాల లక్షలాధి రూపాయలు వెచ్చించి బతుకమ్మ పండుగకు ముందు మహిళలకు ఇవ్వాల్సిన చీరలు ఎన్నికల కోడ్ పేరుతో పంపిణీ నిలిపివేశారు. కొన్ని గ్రామాల్లో అయితే ఎన్నికల కోడ్‌ను దృష్టిలో ఉంచుకొని అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో అందజేశారు. ఇక మరి కొన్ని గ్రామాల్లో అయితే అధికారుల అలసత్వం, మాకు పనుల ఒత్తిడి ఎక్కువగా ఉండటం వలన పంపిణీ సాధ్యం కాలేదని దాటవేస్తున్నారు. ఏదైనా పేదవారికి అందాల్సిన ప్రభుత్వ బతుకమ్మ చీరలు పంచక పోవడంతో ఆయా గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో మగ్గుతున్నాయి. కనీసం ఇప్పటికైనా చీరల పంపిణి కొనసాగేలా చూడాలని, ఎన్నికల కోడ్ ముగిసి, ఎన్నికల ఫలితాలు వెలువడి ఇన్ని రోజులు గడుస్తున్నా పంపిణీపై అధికారులు ఎందుకు స్పందించడం లేదని మండల ప్రజలు కోరుతున్నారు. పై చిత్రంలో చూడండి చిన్న ముల్కనూర్ గ్రామంలో పంపిణీకి నోచుకోకుండా చీరలు గ్రామపంచాయితీ కార్యాలయంలో ఉన్న



దృశ్యం ప్రభాతవార్త కెమెరాకు చిక్కడంతో క్లిక్ అనిపించడం జరిగింది. ఇంకా పంపిణీకి మరో కొన్ని రోజులు జాప్యం జరిగితే చీరల నాణ్యత కోల్పోయే అవకాశం ఉంటుందని మహిళలు అంటున్నారు.

## పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- ఇలాంటి సంఘటనలు తావివ్వకూడదు**

**- పరీక్షా కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బంధీగా ఎలాంటి సంఘటనలు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.సోమవారం ప్రజావాణి అనంతరం పదవ తరగతి వార్షిక పరీక్షలపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి భరోసా కల్పించాలని అన్నారు.మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు జరిగే వార్షిక పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నాం 12.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 67 కేంద్రాల్లో 11,365 మంది విద్యార్థులు పరీక్షా హాజరు కానున్నారని,435 పాఠశాలలోని 5602 బాలురు,5763 బాలికలు పరీక్ష రాయనున్నారని తెలిపారు.పరీక్షల నిర్వహణకు 67 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లు,67 డిపార్టుమెంటల్ ఆఫీసర్లు,6 గురు అదనపు డిపార్ట్‌మెంట్ అధికారులు,4 గురు ప్లైయింగ్ స్క్వాడ్‌లు,22 మంది వాహన ఇంచార్జీలు,కస్టోడియన్లు,702 మంది ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందని తెలిపారు.67 కేంద్రాల్లో 144 సెక్షన్ విధించడంతో పాటు జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలన్నారు.ప్లైయింగ్ స్క్వాడ్ ఏర్పాటుకు 4 గురు డిప్యూటీ తహశీల్దార్లును డిప్యూటీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.ప్రతి పరీక్ష కేంద్రంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు.పరీక్షలు నిర్వహించే



సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.గ్రామీణ ప్రాంతం నుండి వచ్చే విద్యార్థులకు సమయానికి ముందే బస్సుల సమయాలను రి షెడ్యూల్డ్ చేయాలని ఆర్టీసి అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జవాబు పాత్రలను పార్శిల్ చేయడానికి పోస్టల్ అధికారులు సహకరించాలని,ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు.విద్యార్థులు పరీక్షల సందర్భంలో ఎలాంటి భయాందోళనలు,ఒత్తిడులకు లోనవకుండా పాఠశాల యాజమాన్యాలు,అధికారులు వారి పర్యటన సందర్భంలో వివరించాలని తెలిపారు.మండల,నియోజకవర్గ ప్రత్యేక అధికారులు వరి పర్యటన సందర్భంలో పాఠశాలలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడాలని మనోధైర్యాన్ని కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర్,జిల్లా విద్యాశాఖ అధికారి జగన్‌మోహన్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## విజేతలకు బహుమతులు ప్రధానం



**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** 52వ తెలంగాణ స్టేట్ లెవెల్ మెన్ అండ్ ఉమెన్స్ హ్యాండ్బాల్ ఛాంపియన్షిప్ 2024 క్లోసింగ్ సరమోనే కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి, తెలంగాణ హ్యాండ్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్, ట్రెసారర్ కనపర్తి రమేష్, సంజీవ్ కుమార్ అడ్వాకేట్ హైదరాబాద్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

## వారం రోజుల నుండి నల్లా నీళ్ళు రావడం లేదని మహిళల నిరసన



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని 3వ వార్డుకు చెందిన మహిళలు గత వారం రోజుల నుండి నల్లా నీళ్ళు రావడం లేదని గ్రామపంచాయితీ కార్యాలయం ముందు సోమవారం రోజున ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. వేసవి రాకముందే నీటి ఎద్దడి ఇలా ఉంటే నడి వేసవిలో నీటికి ఎంత ఇబ్బంది పడవల్సి వస్తుందో అని మహిళలు ఆవేదన చెందుతున్నారు. నీళ్ళు పైనుండి రావడం లేదని, నన్ను ఏమి చేయమంటారు అని పంచాయితీ కార్యదర్శి సమాధానం చెప్పారని మహిళలు అంటున్నారు. ఈ విషయంపై స్పెషల్ ఆఫీసర్, తహశీల్దార్ నరెందర్‌ను ప్రభాత వార్త వివరణ కోరగా రెండు రోజుల్లో నీటి సమస్యను పరిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ నిరసన తెలిపిన వారిలో మహిళలు మంతెన స్వప్న, తాడూరి అరుణ, పత్తెం సూరవ్వ, తాళ్ళపల్లి అనూష, కక్కెర్ల స్వరూప, పత్తెం లత, కక్కెర్ల రమ, కక్కెర్ల మల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వద్ద సమ్మక్క గద్దెలను సందర్శించి, జాతర ఏర్పాట్లపై పరిశీలించిన సిపి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు పోలీసు అధికారులతో కలిసి గోదావరిఖని గోదావరి వద్ద జరిగే రాబోయే సమ్మక్క సారలమ్మ జాతర ఏరా ్వట్లను పరిశీలించి, పోలీసు అధికారులకు ఆలయ కమిటీ సభ్యులకు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమ్మక్క, సారలమ్మ జాతర వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాల ఏర్పాట్లు, దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బంది కలగకుండా, జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, ఆర్‌టిఓ రంగారావు, ఎంవిఐ బీమ్‌సింగ్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ రావు, గోదావరిఖని టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రావు, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



# సమ్మక్క-సారలమ్మ సేవలో..భక్తులు

## భక్తుల సేవలో పోలీసులు

### హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

దక్షిణ భారతదేశంలోనే మహాకుంభమేళాను తలపించే విధంగా మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతలకు భక్తజనం సేవలు చేసుకుంటుండగా, భక్తుల సేవల్లో పోలీసులు తలమునకలు అవుతున్నారని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) సిహెచ్ శ్రీనివాస్‌జీ అన్నారు. సోమవారం సాయంత్రం హుజురాబాద్ మండల కేంద్రంలోని రంగనాయకుల గుట్ట వద్ద గత 60ఏళ్లుగా జరుగుతున్న శ్రీ సమ్మక్క- శ్రీ సారలమ్మ జాతర పనులను హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ, ఎన్‌డోమెంట్ అసిస్టెంట్ కమీషనర్ చంద్రశేఖర్, హుజురాబాద్ సిఐ బొల్లం రమేష్, జాతర కమిటీ చైర్మన్ మూగల రాజిరెడ్డి, వైస్ చైర్మన్ గాలిబ్ నరేష్‌లు పరిశీలించారు.

మొదటగా శ్రీ సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్‌జీ అమ్మవారికి మొక్కుకుని కొబ్బరికాయ కొట్టారు. ఈ సందర్భంగా ఏసిపి శ్రీనివాస్‌జీ మాట్లాడుతూ అమ్మల కన్న అమ్మ.. ఆది పరాశక్తి.. ముగ్గురు అమ్మల మూలపటమ్మల ప్రతిరూపమే శ్రీ సమ్మక్క-సారలమ్మ దేవతలని, ఆనధిగా రెండు సంవత్సరాలకోకసారి తెలంగాణ ప్రాంతంలో సమ్మక్క -సారలమ్మ జాతరలను ఈ రాష్ట్ర ప్రజలు అత్యంత భక్తిశ్రద్దలతో కొంగు బంగారంగా వనదేవతలని కొలుచుకుంటారని ఏసిపి శ్రీనివాస్‌జీ అన్నారు. హుజురాబాద్ మండలంలో రంగనాయకుల గుట్ట వద్ద

జాతర జరుగుతుండగా, మండలంలోని పురాతనమైన జూపాక గ్రామంలో శ్రీ సమ్మక్క-సారలమ్మజాతర కన్నుల పండుగగా జరుగుతుందని అన్నారు. జమ్మికుంట మండలంలో కేశవపూరం, వావిలాల, తనుగుల గ్రామాలలో

### సమ్మక్క-సారలమ్మ జాతరలు వైభవంగా జరుగుతున్నాయి.

ఇల్లందకుంట మండలంలో మల్యాల గ్రామంలో శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర జరుగుతండగా, శంకరపట్నం మండలంలో శంకరపట్నం గ్రామంలోనే సమ్మక్క-సారలమ్మ జాతర జరుగుతందని, వీణవంక మండలంలో వీణవంక, చల్లూర్, పోతిరెడ్డిపల్లి, కోర్కల్, గంగారం గ్రామాలలో శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర జరుగుతుండగా, నియోజకవర్గ ంలోని కమలాపూర్ మండలంలో కమలాపూర్, కన్నూర్, గునిపర్తి గ్రమాలలో శ్రీ సమ్మక్క- సారలమ్మ

జాతరలు జరుగుతున్నట్లు ఏసిపి శ్రీనివాస్‌జీ విలేకరులకు తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరలకు ప్రభుత్వం పరంగా జాతర కమిటీలు ఏర్పాటు చేయడంతో ఆ పాలక వర్గాలు భక్తుల సౌకర్యాలు కల్పించడంలో నిమగ్నమై ఉన్నారన్నారు. జాతర ప్రదేశాలకు ఆర్టీసీ బస్సులతో, ప్రైవేట్ వాహనాలు జాతరలలో విద్యుత్, మంచినీరు, వైద్య సదుపాయాలతో పాటు శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ అధికారులను నియమించడం జరిగిందన్నారు.



ఈ నెల 20వ తేది నుండి 25వ తేది వరకు జరగనున్న జాతరలలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు ఏసిపి శ్రీనివాస్‌జీ వెల్లడించారు. జాతర జరుగుతున్న ప్రదేశాలలో పాలక కమిటీలు, ప్రజలు, సమన్వయంతో అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకునే విధంగా అనుకూల పరిస్థితులు కల్పించాలని, భక్తులు సంపూర్ణ సహకారాలు అందించాలని, భక్తుల సేవలో పోలీసులు ఉంటారని శ్రీనివాస్‌జీ భరోసా కల్పించారు. అనంతరం జాతరకు వచ్చే వాహనాలకు రూట్ మాప్‌ను ఏసిపి విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు గడ్డం రాఘవేంద్ర, బుర్ర శ్రీనివాస్, మిడిదొడ్డి రాజు, నానాజీ, ఏనుగు తిరుపతిరెడ్డి, సురకంటి తిరుపతిరెడ్డి, జొంగోని రాజు, తొగరు సంపత్, చల్లూర్ విష్ణువర్దన్‌రెడ్డి, ఉమాశంకర్, మహాంకాళి కొమురయ్య, సదానందం, కొలిపాక రమేష్, నడికోడి రమేష్, సురేష్, సుంకరి రాజేందర్, ఎర్ర ప్రియాంక, సొల్లు హైమావతిపాల్గొన్నారు.

# డిగ్రీ సెమిస్టర్ లో విజయదుందుభి మోగించిన చాణక్య డిగ్రీ కళాశాల విద్యార్థులు

జమ్మికుంట, ప్రభాత వార్త:

శాతవాహన విశ్వవిద్యాలయం ప్రకటించిన డిగ్రీ మొదటి సెమిస్టర్, మూడవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో చాణిక్య డిగ్రీ కళాశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. ఈ ఫలితాలలో కళాశాలకు చెందిన జి. రుచిత బికాం (సిఏ) - 1 సెమ్‌లో 8.84 జిపిఏ, బిఎస్‌సి (ఎంపిసిఎస్) - 3 సెమ్ విభాగంలో వి. పావని 8.76 జిపిఏ, బికాం (జనరల్) - 3 సెమ్ విభాగంలో ఎం. దేవిక 8.48 జిపిఏ తో యూనివర్సిటీ స్థాయిలో హుజురాబాద్ డివిజన్ లో మొదటి స్థానంలో



నిలిచినట్టు కళాశాల ప్రిన్సిపల్ వి. వంశీకృష్ణ తెలిపారు. ఈ ఫలితాలలో బికాం (సిఏ) - 1 సెమ్ విభాగంలో ఎండి. అంజుమ్ 8.65 జిపిఏ, బికాం (సిఏ) - 3 సెమ్ విభాగంలో ఎం. వర్ష 8.33 జీపిఏ, బిఎస్‌సి (బిజడ్‌సి) - 3 సెమ్ విభాగంలో వి. అర్చన 8.40 జీపిఏ, బిఎస్‌సి (ఎంపిసిఎస్) - 3 సెమ్ విభాగంలో తాబస్సుమ్ 8.30 జిపిఏ సాధించారు. ఈ ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ దబ్బేట విజయ రవీందర్, డైరెక్టర్లు బి. ప్రభాకర్, ఏ. శ్రీనివాస్, కె. విజేందర్ రెడ్డి, సిహెచ్ చిరంజీవి, సిహెచ్ శివ, ప్రిన్సిపల్ వి. వంశీకృష్ణ, అధ్యాపక బృందం అభినందించారు.

# హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్..



జమ్మికుంట, ప్రభాత వార్త:

హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని అరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజు జయంతి కార్యక్రమాన్ని ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు, జమ్మికుంట ఆరె సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కాట్మండి మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని శివాజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు మాట్లాడుతూ.... భారతదేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా వీరుడిగా పేరుగాంచిన భరతమాత ముద్దుబిడ్డ ఛత్రపతి శివాజీ మహారాజ్ అని ఆయన కొనియాడారు. మహారాజ్ ఆశయాలను కొనసాగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు శివన్న, బాబురావు, నాగేశ్వర్ రావు, జిల్లా అధ్యక్షులు ఇంగిలే రామారావు, కిషన్ రావు, ప్రభాకర్, షాకర్మన్, రాములు, మండల నాయకులు భుజంగ రావు, తిరుపతి, అన్ని గ్రామాల ఆరె సంక్షేమ సంఘం నాయకులు, కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఆర్‌డివో శ్రీనివాస రావు..



కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలంలోని అంబాల, గూడూరు, కమలాపూర్ గ్రామాలలో జిల్లా అడిషనల్ డిఆర్‌డివో శ్రీనివాస రావు ఆకస్మిక తనిఖీ చేశారు. సోమవారం అంబాల, గూడూరు గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించి వచ్చే వర్షాకాలం నాటికి మొక్కలను అందుబాటులోకి తీసుకురావాలని డిఆర్‌డివో శ్రీనివాస రావు సూచించారు. వందరోజుల కరువు పని చేస్తున్నటువంటి ప్రదేశాలను పరిశీలించి కూలీలతో సమస్యలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. వందరోజుల పని జరిగే ప్రదేశంలో సౌకర్యాలు కల్పించి కనీస కూలీ పడే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విధుల పట్ల అలసత్వం వహించరాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ వార్త



# జవాన్ శ్రావణ్ కుమార్ కుటుంబ సభ్యులకు 50వేలు అందజేత..



కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన సిఆర్‌పిఎఫ్ జవాన్ తెప్ప శ్రావణ్ కుమార్ శనివారం రాత్రి ప్రమాదవశాత్తు రైలు కింద పడి మృతి చెందిన విషయం తెలిసిందే. శ్రావణ్ మృతదేహాన్ని ఆదివారం సాయంత్రం సిఆర్‌పిఎఫ్ సిబ్బంది అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిపించారు. కాగా అంత్యక్రియలకు అధికారులు 50వేల ఆర్థిక సాయం మంజూరు చేశారని సిఆర్‌పిఎఫ్ ఇన్స్పెక్టర్ తిరుపతి భాంది తెలిపారు. శ్రావణ్ కుటుంబ సభ్యులకు ఇన్స్పెక్టర్ తిరుపతి భాంది, హెడ్‌కానిస్టేబుల్ శంకర్ ఆధ్వర్యంలో ఎంపిటిసి లక్ష్మి రవీందర్, మాజీ సర్పంచ్ అంకతి సాంబయ్య సమక్షంలో శ్రావణ్ కుటుంబ సభ్యులకు 50వేల రూపాయలు అందజేశారు. ప్రభుత్వం అందించాల్సిన మిగతా ఆర్థిక ప్రయోజనాలను సర్వీస్ రూల్స్ ప్రకారం త్వరలో బాధిత కుటుంబానికి అందజేస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లక్ష్మి రవీందర్, మాజీ సర్పంచ్ అంకతి సాంబయ్య, కారోబార్ బాబు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనం గా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు..



కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల వ్యాప్తంగా హిందూ హృదయ సామ్రాజ్ శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కమలాపూర్ మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ విగ్రహానికి మండల క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శ్రీ ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మర్రిపల్లి గూడెంలో గ్రామ యువకులు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామ ఆర్య క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. హిందూ సామ్రాజ్య పరిరక్షకుని జయంతి వేడుకలు పార్టీలకు అతీతంగా నిర్వహిస్తూ జయంతి రోజున సెలవు ప్రకటించడమే కాకుండా అధికారికంగా వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ 394వ జయంతి వేడుకలు



గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖనిలోని స్థానిక జిఎం కార్యాలయం సమీపంలోని మూల మలుపు వద్ద అరె కులస్తుల ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ 394వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పి మహావీరుడు ఛత్రపతి శివాజీ అని, పేద ప్రజల కోసం అహర్నిషలు పోరాడి బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఛత్రపతి శివాజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో అరె కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం కింద స్కాలర్ షిప్

## ఆర్థిక సహాయం కోసం ఆన్‌లైన్‌లో మార్చి 20లోగా దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం కింద స్కాలర్ సిప్, ఆర్థిక సహాయం కొరకు అర్హత కలిగిన మైనార్టిస్ విద్యార్థులు మార్చి 20లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి, మార్చి 30లోపు ఆన్‌లైన్ దరఖాస్తులను జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి కార్యాలయంలో సమర్పించాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమాధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 20లక్షల ఉపకార వేతనాలు, ఆర్థిక సహాయం రెండు విడతలలో, 60వేల రూపాయల వరకు విమాన ఛార్జీలు చెల్లించబడుతాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# అవయవదానం అత్యున్నతమైన దానం




పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

మనిషి తన జీవితంలో చేసే అన్ని దానాల కంటే అవయవదానం అత్యున్నతమైన ధానమని అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ తన క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ నేత్ర, శరీర, అవయవ దాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జాతీయ అవార్డు గ్రహిత డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆధ్వర్యంలో జరిగిన అవయవ దాన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం అతిథులు అవయవ దానంపై డాక్టర్ పరికిపండ్ల అశోక్ రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించి, పాల్గొన్న వారిచే అవయవదానం చేస్తామని ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సలహదారులు డాక్టర్ ఆడెపు రాజేంద్ర ప్రసాద్, ద్వారక ఫౌండేషన్ అధినేత అనిల్, సభ్యుడు శాంసంగ్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వెంకట్ తదితరులున్నారు.

# రూ.16.73 కోట్లతో క్రిటికల్ కేర్ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖనిలోని సింగరేణి మెడికల్ కాలేజీకి అనుసంధానంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో 16.20కోట్లతో చేపట్టిన క్రిటికల్ కేర్ భవనానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సోమవారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాన్యుడికి మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. రానున్న రోజుల్లో సింగరేణి, రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో మరో 50 పడకలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. లు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలి



గోదావరిఖని, ప్రభాతవార్త.

నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ మున్సిపల్ పారిశుద్ధ్య విభాగం అధికారులను ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం పారిశుద్ధ్య విభాగం సూపర్ వైజరీ సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లోపాలు సరిదిద్దుకుంటూ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగు పరచాలని అన్నారు. పారిశుద్ధ్య వాహనాలన్ని పని చేసేలా చూడాలని అన్నారు. సమస్య దృష్టికి వచ్చిన వెంటనే జాప్యం చేయకుండా పరిష్కరించాలని అన్నారు. ప్రతి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా స్వీకరించాలని అన ఆనరు. చెత్త బయట పడవేసిన వారికి జరిమానా విధించాలని ఆదేశించారు. నగరాన్ని చెత్త రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడానికి సహకరించాలని, ప్రజలను చైతన్యవంతం చేయాలని అన్నారు. సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ త్రయంబకేశ్వర్ రావు, సెక్రటరీ జి.రాజు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్యాంసుందర్, సునీల్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధూకర్, శానిటరీ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రిలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభం

– ప్రారంభించిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం




గోదావరిఖని, ప్రభాతవార్త.

మందమర్రి ఏరియాలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, సిఎస్ఆర్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ఈ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ వర్డ్ క్లాస్ క్వాలిటీని కలిగి ఉందని, సింగరేణి చుట్టూ పక్కల ప్రాంతంలో గల విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. సిఅండ్ఎండి ఎన్.బలరాం మాట్లాడుతూ సింగరేణిలో మొట్టమొదటి సారిగా ఈ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను మందమర్రిలో ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్ అండ్ పా ఎన్‌వికె శ్రీనివాస్, గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, మందమర్రి ఏరియా జిఎం మనోహార్, సిఎంఒఎ జనరల్ సెక్రటరీ పెద్ది నరసింహులు, జాయింట్ డైరెక్టర్ ఆర్డీఎస్డీఈ విద్యానంద్ తదితరులున్నారు.

# జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించిన ఆదర్శ పాఠశాల విద్యార్థిని

ముస్తాబాద్, ప్రభాతవార్త.

నేషనల్ గ్రీన్ కార్ప్స్ పర్యావరణ అటవీ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం తెలంగాణ ప్రభుత్వం, పర్యావరణ అటవీ వాతావరణమార్పుల మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీ వారు ప్రతిపాదించిన కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జడ్పిహెచ్ఎస్ వెంకంపేట పాఠశాలలో స్కూల్ విద్యార్థులకు వివిధ రకాల అంశాలలో డ్రామా, ఏకపాత్రాభినయం అనే అంశాలలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఒవదంతోపాటు రెండు వలే రూపాయల నగదు బహుమతి, మెమోంటో అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను, గైడ్ టీచర్ రాజును ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్, నర్సింలు, శరత్, రాజశేఖర్, అనూష, షరీన్, బసవయ్య, ప్రవీణ్, శ్రీనివాస్, సుహాసినీ, దేవేందర్, శైలజ, కళావతి, రాజేంద్ర ప్రసాద్, దేవయ్య, నరేష్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

# పెద్దపల్లి వార్త

# ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో వేలం పాటలు



ఓదెల, ప్రభాత వార్త:

పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయంలో పేలాలు, పుట్నాలు అమ్ముకొను హక్కు, వాహనాల పార్కింగ్, వంట చెరుకు అమ్ముకొను హక్కు, తల్లి ఆరాధన, కోళ్ళు అమ్ముకొను హక్కు కొరకు ఆలయ ఈవో బి. సదయ్య ఇన్స్పెక్టర్ శైలజ ఆలయ కమిటీ ధర్మకర్తల సమక్షంలో వేలం పాటలు నిర్వహించారు. వంట చెరుకు అమ్ముకొనుటకు వేలం పాట నాగపురి రవి, తల్లి ఆరాధన వంట చెరుకు 1 లక్ష 56 వేల 410 లకు దక్కించుకున్నారు. తల్లి ఆరాధన కోళ్ళు అమ్ముకొను హక్కు పచ్చిమట్ల సునీల్ రూ. 29వేలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ శైలజ, ధర్మకర్తలు డాక్టర్ సతీష్, మ్యాదగోని శ్రీకాంత్ గౌడ్, చింతం వెంకట స్వామి, చింతం మొగిళి, రాపర్తి మల్లేష్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి, సీనియర్ అసిస్టెంట్ రత్నాకర్, భాస్కర్, రాజయ్య, ఆలయ అర్చకులు డి. వీరభద్రయ్య వేలంపాటలో తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

ముస్తాబాద్, ప్రభాతవార్త.

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టాలెంట్ టెస్టును సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఈ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ నాయకులు ఓ.ఎల్లారెడ్డి, డిటిఎఫ్ మండల అధ్యక్షులు లక్ష్మణ్, ఎస్‌టియు మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి మాట్లాడుతూ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం వారు టెస్ట్ ప్రశ్నా పత్రాన్ని ఆవిష్కరించి, పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు త్వరలో బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు రవీందర్ పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘంకు డిజె వితరణ

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ పట్టణానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కన్నమనేని చక్రధర్ రెడ్డి లక్ష రూపాయల విలువజేసే డిజెను తన తండ్రి కన్నమనేని బాల్ రెడ్డి జ్ఞాపకార్థం సోమవారం ముస్తాబాద్ పట్టణ ఆర్యవ వైశ్య సంఘంకు అందజేశారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం సభ్యులు చక్రధర్ రెడ్డి శాలువాతో సన్మా నించి, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి గుండం నర్సయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, ఆర్యవైశ్య జిల్లా ఉపాధ్యక్షుడు కూర సంతోష్, పట్టణ అధ్యక్షుడు కూర బిక్షపతి, కార్యదర్శి పప్పుల శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు సత్తయ్య, చంద్రం శ్రీనివాస్, వెంకటేశం, నగేష్, కొండాపురం శ్రీనివాస్, రవీందర్, పప్పుల శ్రీనివాస్ తదితరులున్నారు.

# సుందరగిరి వారసంత డబ్బులు స్వంతానికి వాడుకుంటున్నది ఎవరు..?

**మండల అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే ఇందుకు కారణం**



చిగురుమామిడి, ప్రభాతవార్త

సుందరగిరి గ్రామంలో ప్రతీ వారం నిర్వహించే వారసంతపై వచ్చిన డబ్బును ప్రభుత్వ ఖాతాలో జమ చేయాల్సి ఉండగా సదరు పంచాయితీ అధికారి జమ చేయటం లేదని పైగా స్వంతానికి వాడుకుంటున్నట్లు తెలుస్తోంది. మొదటగా వేలం పాట ద్వారా చేజిక్కుంచుకున్న వ్యక్తి కొద్ది రోజులు వారసంత నడిపి మరో కొద్ది రోజులు నాకు వేలం పాట ధర ఎక్కువ అయిందని వారసంత నడవడం మానేశాడు. అప్పుడు సదరు పంచాయితీ అధికారి కొద్ది వారాలు సంత నడిపిన అట్టి డబ్బు నేటి వరకు ప్రభుత్వ ఖాతాలో జమ చేయలేదని, సదరు వేలం పాట చేజిక్కుంచుకున్న వ్యక్తి మరల కొంత డబ్బు చెల్లించి మరొక వేరే గ్రామానికి చెందిన వ్యక్తికి ఇచ్చినట్లు సమాచారం. అట్టి వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా సంతలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు సంతకు వచ్చిన వారు ప్రభాతవార్తకు తెలిపారు. ఇక వేలం పాటకు కట్టవల్సిన పూర్తి డబ్బు నేటి వరకు కూడా పంచాయితీ అధికారి ప్రభుత్వ ఖాతాలో జమ చేయలేదనే గుస గుసలు స్పష్టంగా వినిపిస్తున్నాయి. ఇట్టి సుందరగిరి వార సంత వేలం పాట ఎంతకు దక్కించుకున్నారు ? చేజిక్కించుకున్నది ఎవరు ? సంత నిర్వహిస్తున్నది ఎవరు ? ఇప్పటి వరకు ఈ వార సంతపై ప్రభుత్వ ఖాతాలో జమ చేసిన డబ్బు ఎంత అని సుందరగిరి గ్రామస్తులు కోరుతున్నారు. మండల అధికారుల నిరంతర పర్యవేక్షణ లోపమే ఇందుకు కారణంగా తెలుస్తోంది.

## యువత ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

**-బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్**

**-లింగాపూర్‌లో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు**



మానకొండూర్, ప్రభాతవార్త : హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత చరిత్రను యువత ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ మానకొండూర్ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ అన్నారు. సోమవారం మండలంలోని లింగాపూర్ గ్రామంలోని హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన ధీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు రావుల శంకరాచారి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మియాపురం లక్ష్మణాచారి, మండల ఉపాధ్యక్షుడు కత్తి ప్రభాకర్‌గౌడ్, కందిరాజిరెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు అడప రవి, నాయకులు మాదాసు కుమార్, బిరం రమేష్, మద్ది వీరేశం, పోచంపల్లి శ్రీనివాస్, తాళ్లపల్లి తిరుపతి, మద్ది రాకేష్, ముద్దసాని వెంకటరాజిరెడ్డి, ఉప్పు రవి, తాళ్ల శ్రీనివాస్, మాదాసు రాజు, తాళ్ల శేఖర్, బైరగోని అభి, కాసర్ల సాయి, ఆలేటి నరేష్, ఆదర్శ్, బట్టు సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ లక్ష్మి నర్సింహస్వామి ఆలయ సభ్యునిగా ఇప్ప శ్రీనివాస్ రెడ్డి నియామకం



చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన ఇప్పశ్రీనివాస్ రెడ్డి కొడిమ్యాల మండల పరిధిలోని నల్లగొండ లక్ష్మినర్సింహస్వామి ఆలయ సభ్యునిగా నియామకం అయ్యారు. ఈ మేరకు రాష్ట్రప్రభుత్వం దేవస్థానం ఉత్సవ కమిటిని అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు సభ్యులుగా ఇప్ప శ్రీనివాస్‌రెడ్డితోపాటు చిలివేరి నారాయణగౌడ్, మ్యాకల మల్లేశం, దుబ్బాసి బుచ్చన్న, పురమల్ల మనోహర్, బొమ్మరవేణి తిరుపతి, వంగల రమణారెడ్డి, మొగిలి నర్సయ్య, కదారి మల్లేశం, బత్తిని శ్రీనివాస్ గౌడ్, కొత్తపల్లి దిలీప్ కుమార్, బీంరెడ్డి మహేశ్వర్ రెడ్డి, దొంగ ఆనందరెడ్డి, తదితరులను ప్రభుత్వం నియమించింది ఈ సందర్భంగా నూతనంగా నియామకం అయిన ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ లక్ష్మినర్సింహస్వామి ఆలయ అభివృద్దికి శక్తి వంచనలేకుండా కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో దేవాలయాల అభివృద్ది జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని పేర్కొన్నారు. కొండగట్టు ఆలయానికి గత ప్రభుత్వం వందకోట్లు కేటాయించింది ప్రగాల్బాలు పలికారని కాని ఒక రూపాయి కూడా కేటాయించలేదని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హయంలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## పచ్చునూర్‌లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని పచ్చునూర్ గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద గ్రామ యువ నాయకుడు ఆరెల్లి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో సోమవారం సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా చిత్రపఠానికి పూలమాలలు వేసి వేడుకలు ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ చిలగాని ఆంజనేయులు, ఎలుకపెల్లి పాల్, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పూసాల మల్లయ్య, కూరాకుల లక్ష్మయ్య, పిట్టల నరసయ్య, గొర్రె రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ పున: నిర్మాణానికి విరాళం



చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిదిలోని కోనేరుపల్లి గ్రామంలో వేణుగోపాలస్వామి దేవాలయ పున: నిర్మాణానికి కోనేరుపల్లి మాజీ సర్పంచ్ అద్లూరి రామరాజు జ్ఞాపకర్థం ఆయన పెద్ద కుమారుడు అద్లూరి బాలకిషన్ రాజు ఒక లక్ష పదకొండువేల ఒకవంద పదకొండు రూపాయల విరాళాన్ని ఆలయ కమిటి అధ్యక్షులు పవనసూత రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతిత్వరలో ప్రతిష్టాపన ఉంటుందని సహకరించే దాతలు ఆలయ అభివృద్దికి విరాళాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి అధ్యక్షులు చెన్న మాదవుని పవనసుత రాజు, కాసువేణుగోపాలరాజు, కలకొండ వెంకట లింగారెడ్డి, బత్తిని ఎల్లయ్య, ఆకాష్, రామారావు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే



కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని యూసుఫ్‌నగర్, అయిలాపూర్, ధర్మారం, తిమ్మయ్యపల్లె, పైడిమడుగు జోగిన్‌పల్లి, చిన్నమెట్‌పల్లి, మోహన్ రావుపేట, గుమ్లాపూర్, వెంకటాపూర్, మాదాపూర్, సంగెం,నాగులపేట, ఈ మేరకు గ్రామాలల్లో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు చెక్కులను అందజేశారు.గ్రామాలల్లో సుమారు 46లక్షల 5వేల 336 రూ. విలువ గల చెక్కులను అందజేశామన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలల్లో ఎలాంటి సమస్యల పరిష్కరానికి కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ,బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు చీటి వెంకట్రావ్,ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజి జయంతి వేడుకలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త: మండలంలోని అయా గ్రామలల్లో ఛత్రపతి శివాజి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.జోగిన్‌పల్లి గ్రామంలో ఛత్రపతి శివాజి జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ఛత్రపతి శివాజి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే యూసుఫ్‌నగర్ గ్రామంలో ఛత్రపతి శివాజి జయంతి వేడుకలను తాజా మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ తుక్కారాం గౌడ్ ఘనంగా నిర్వహించారు.మాట్లాడుతూ ఛత్రపతి శివాజి ఆశయ సాధనకు యువత అయన అడుగు జాడల్లో నడవాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొంతం రాజు,కాంగ్రెస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్‌రెడ్డి,బ్లాక్ అధ్యక్షుడు పెరుమండ్ల సత్యనారాయణ,గ్రామశాఖ అధ్యక్షుడు సహదేవ్,గ్రామ యూత్ అధ్యక్షుడు తేలు రాజ్ కుమార్,పైడిమడుగు గ్రామశాఖ అధ్యక్షుడు జనార్ధన్,కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఆర్ రైస్‌మిల్లు ప్రారంభోత్సవం



కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలో ఎస్ఆర్ఆర్ రైస్‌మిల్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావును శాలువతో సన్మానించారు. ఈకార్యక్రమంలో కొంతం రాజు,ఎలేటి మహిపాల్‌రెడ్డి, పెరుమండ్ల సత్యనారాయణ,సహదేవ్, తేలు రాజు,కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపిటిసి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో సోమవారం ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహకారంతో సిడిపి నిధుల నుంచి గ్రామంలోని ఎడ్ల రవీందర్ ఇంటి నుంచి మెయిన రోడ్డు వరకు నిధులను మంజూరు చేయగా, కొబ్బరి కాయ కొటి సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షులు వాజీద్ పాషా, వార్డు సభ్యులు లక్కం ప్రభాకర్, ఆకోజు అశోక్, నాంసాని సదయ్య, మూగ రవి, బైరీ రాజు, మండల రవీందర్, కాంగ్రెస్ నాయకులు ఉప్పు శంకర్, దొడ్ల మల్లయ్య తదితరులున్నారు.

## విద్యార్థులకు బహుమతుల అందజేత


ముత్తారం, ప్రభాతవార్త.



మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మొదటి స్థానంలో జి.త్రినేత్ర 9వ తరగతి జడ్పిహెచ్‌ఎస్ పోతారం, ద్వితీయ స్థానం పి.హర్షిని కెజిబివి ముత్తారంలు పొందారు. గెలుపొందిన విద్యార్థినీలను ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్‌ఓ ఓదెలు, ఇన్‌ఛార్జి హెచ్‌ఎం లక్ష్మణ్, ఉపాధ్యాయులు బద్రి, దేవేందర్, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్, రాధిక, సత్యనారాయణ తదితరులున్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



ఆర్య క్షత్రియుల ఆరాధ్యుడైన ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో సోమవారం ఆర్య క్షత్రియులు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి జడ్పిటిసి నాగం కుమార్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ చేసిన పోరాట స్ఫూర్తితోనే ఆర్య క్షత్రియులు అన్ని రంగాల్లో అభివృద్ధిచెందారని అన్నారు. మహారాష్ట్ర ప్రాంతంలో అన్ని గ్రామాల్లో ఛత్రపతి శివాజీ విగ్రహాలు నెలకొల్పుకున్నారని, అదే స్ఫూర్తితో ఇక్కడ కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. ఛత్రపతి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అలాగే మండలంలో ఎన్గల్, కిష్టంపేట గ్రామాల్లో కూడా ఛత్రపతి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోగాపూర్ మాజీ ఉప సర్పంచ్ గంట మల్లేశం, ఆర్య క్షత్రియ సభ్యులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన

– పదవీ కాలం ముగిసిన సర్పంచ్‌ల బోర్డు తొలగింపు

చందుర్తి, ప్రభాతవార్త.



సర్పంచ్‌ల పదవీ కాలం ఫిబ్రవరి ఒకటవ తేదీతో ముగియగా, 'పదవులు పోయిన... బోర్డు మారలే' అనే వార్త కథనం వార్త దినపత్రిక కరీంనగర్ ఎడిషనల్‌లో ఈ నెల 19వ తేదీన ప్రచూరణ కాగా, స్పందించిన చందుర్తి మండల అధికారులు పదవీ కాలం ముగిసిన సర్పంచ్‌ల బోర్డును సోమవారం తొలగించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ బోర్డును వార్త దినపత్రిక ఎఫెక్ట్‌తో తొలగించారు.

## చందుర్తి ఎస్ఐగా శ్రీకాంత్

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల ఎస్ఐగా సిహెచ్. శ్రీకాంత్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్ఐగా పని చేసిన వెంకటేశ్వర్లు కామారెడ్డి జిల్లా తాడ్వాయి పోలీస్ స్టేషన్‌కు బదిలీ కాగా, ఆయన స్థానంలో సిద్ధిపేట పోలీస్ కమిషనరేట్‌లో ఎస్‌బి ఎస్ఐగా పని చేస్తున్న శ్రీకాంత్‌ను చందుర్తికి బదిలీ చేయగా, సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్‌కు రావాలని అన్నారు. నూతన ఎస్ఐకి సిబ్బంది స్వాగతం పలికారు.

## వీరత్వానికి ప్రతీకగా నిలిచిన యోధుడు ఛత్రపతి శివాజీ

– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.



వీరత్వానికి ప్రతీకగా నిలిచిన యోధుడు ఛత్రపతి శివాజీ అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ 393వ జయంతి వేడుకలను పురస్కరించుకొని జయవరం, అయ్యోరుపల్లి గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఛత్రపతి శివాజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ పేరు భారత దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలలో లిఖించబడిన గొప్ప పేరు అని అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను నేటి యువతరం, యువకులు ఆదర్శంగా తీసుకొని భవిష్యత్‌లో ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జయవరం గ్రామస్తులు, అరె కులస్తులు తదితరులు పాల్గొన్నారు.




## మహిమగల పుణ్యక్షేత్రం వేములవాడ

– రాజన్నను దర్శించుకున్న సినీ నటుడు సుమన్

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని సోమవారం సినీ నటుడు సుమన్ దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికిమొక్కులు చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం ఇవ్వగా, అధికారులు స్వామివారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా సినీ నటుడు సుమన్ మాట్లాడుతూ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం ఎంతో మహిమగల పుణ్యక్షేత్రం అని కొనియాడారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని రాజరాజేశ్వర స్వామి వారిని వేడుకున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, స్థానిక బిజెపి నాయకులు శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతివేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.



హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు సోమవారం వేములవాడ పట్టణంలో ఘనంగా జరిగాయి. బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్‌బాబు ఆధ్వర్యంలో శివాజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సెలర్ సంతోష్‌బాబు మాట్లాడుతూ అక్రమంగా భారత్‌లో మొగల్ సామ్రాజ్యం ఏర్పాటు కోసం హిందూ దేవాలయాన్ని ధ్వంసం చేస్తూ హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులను వీరోచితంగా పోరాడి హిందూ ధర్మం పునఃప్రతిష్ట చేసిన ఛత్రపతి శివాజీ స్ఫూర్తిని బావి తరాలకు అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు సంటి మహేష్, నాయకులు పిన్నింటి హన్మండ్లు, గుడిసె మనోజ్, రేగుల రాజ్‌కుమార్, సగ్గు రాహుల్, అన్నం నర్సయ్య, మామిళ్ల లక్ష్మిరాజం, బిల్లా కృష్ణ, తేజ గౌడ్, సత్యం, శివ, బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చేరికలు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణం 25వ వార్డుకు చెందిన కొక్కుల బాలకృష్ణ (రాజు) ఆధ్వర్యంలో సుమారు 150 మంది సోమవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలోకాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



# నియోజకవర్గం అభివృద్ధికి రూ.33కోట్లు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్‌బాబు

– మంత్రి చొరవతో అభివృద్ధి పథంలోకి దూసుకెలుతున్న మంథని

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గానికి ఎన్ఆర్ఈజిఎస్ కింద మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో రూ.33కోట్లు మంజూరైయ్యాయని దీనిలో మంథని మండలానికి రూ.7.57కోట్లు మంజూరైనట్లు మంథని ఎంపిపి కొండ శంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ తెలిపారు. సోమవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్ఆర్ఈజిఎస్ కింద గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనుల కింద రూ.33కోట్లు మంజూరు కాగా వాటితో రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా మంథని మండలానికి మంజూరైన రూ.7.57కోట్లనిదులను 34 గ్రామపంచాయితీలకు అభివృద్ధి పనుల నిమిత్తం మంజూరు చేశారని గ్రామాల్లో మార్చి 25లోపు పనులు పూర్తి అయ్యే విధంగా చూడాలన్నారు. మంథని నియోజకవర్గంలో గత 10 సంవత్సరాల నుండి అబివృద్ధి ఆమడ దూరంలో ఉందని ఇకకడి వచ్చిన అబివృద్ధి నిధులు గులాబి నాయకుల జేబుల్లోకి పోయాయన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామస్తాయి నుండి అభివృద్ధి పనులు శరవేగంగా ముందుకు సాగు తున్నాయని అన్నారు. మంథని నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేస్తూ అనేక రకాల నిదులు మంజూరు చేయిస్తున్నారన్నారు. ప్రతి గ్రామానికి నిధులు కేటాయించి గ్రామాల్లో సిసి రోడ్లు మంజూరు చేశారని రానున్న రోజుల్లో మరిన్ని నిధులు సమకూర్చే విధంగా




చర్యలు తీసుకుంటారన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో ఎస్సారెస్పీ ఆయకట్టు చివరి రైతుకు సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. గ్రామాల్లోని ప్రజల సమస్యలపైన ఎప్పటికప్పుడు స్పందిస్తూ వాటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. మంథని నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే సంకల్పంతోనే ముందుకు సాగుతున్నారని అన్నారు. ఉపాధి హమి పనులు త్వరిత గతిన పూర్తి చేసేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి జనగామ నర్సింగరావు, కుడుదుల వెంకన్న, వైస్ ఎంపిపి కొమ్మిడి స్వరూప్‌రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్, పోలు శివ, ఎంపిటిసి పెండ్రి చైతన్య ప్రభాకర్‌రెడ్డి, నాయకులు గోటికార్ కిషన్, ఎరుకల ప్రవీణ్, రాజయ్య, మంతని సత్యం తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు పెన్నుల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.



ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని ముత్తారం ప్రభుత్వ పాఠశాలలో సోమవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల సంయోజక్ కోటగిరి అంజి ప్రసాద్, పెయ్యల కుమార్, అంజి, రజనీకాంత్, సాయి కిరణ్, అనిల్, మధూకర్, కిరణ్ తదితరులున్నారు.

## ఎన్ఆర్ఈజిఎస్ నిదులతో సకాలంలో పనులు పూర్తి చేయాలి

– ప్రజాప్రతినిదులు అధికారులు సమన్వయంతో ఉండాలి
– ఎంపిపి కొండ శంకర్

మంథని - ప్రభాతవార్త




మంథని మండలానికి మంజూరైన రూ.7.57కోట్ల ఉపాధిహామి నిదులను గ్రామాల వారికి మంజూరైన నిదులను ఉపాధిహామి సిబ్బంది అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో పనిచేసి సకాలంలో పనులు పూర్తి అయ్యే విధంగా చూడాలని మంథని ఎంపిపి కొండ శంకర్ అన్నారు. సోమవారం ఉపాధిహామి పనుల పురోగతి, అభివృద్ధి పనుల పైన పంచాయితీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, ఉపాధిహామి ఉద్యోగులకు ఆయన అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో నియోజకవర్గానికి రూ.33కోట్లు ఎన్ఆర్ఈజిఎస్ నిదులు మంజూరైయ్యాయని వాటిలో మంథని మండలానికి రూ.7.57కోట్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు. గ్రామాల వారిగా సిసిరోడ్డ, ఇతర అభివృద్ధి పనులు మంజూరైయ్యాయని వీటిని ఉపాధిహామి సిబ్బంది, గ్రామాల ప్రత్యేక అధికారులు స్థానిక నాయకులతో సమన్వయం చేసుకుంటూ మార్చి 25వ తేదీలోపు పనులు పూర్తి చేయాలని ఆయన అన్నారు. నేటి నుండి గ్రామాల వారిగా సిబ్బంది, ప్రత్యేక అధికారులు పనుల మ్యాపింగ్ చేయాలని మంజూరైన ప్రతి పని పూర్తి కావాలన్నారు. ఏఒక్క పని నిలిచిపోకూడదని దీనికోసం ఎపివో, ఎంపివో, ఎఇ, ప్రత్యేక అధికారులు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాస్, ఎంపివో ఆరిఫ్, డిఎల్‌పివో, వైస్ ఎంపిపి స్వరూప్‌రెడ్డి తదితరులుల పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే విజ్జన్న

-- ఆరె కుల సంఘం కమ్యూనిటి హాల్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయ రమణ రావు



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలం రూపునారాయణ పేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణ రావు ఆవిష్కరించారు. అదే విధంగా గ్రామంలో ఎస్‌డిఎఫ్ నిధులు రూ. 10 లక్షలతో నిర్మించబోయే ఆరె కుల సంక్షేమ సంఘం కమిటీ హాల్ ను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ.... ఛత్రపతి



శివాజీ ఆనాటి కాలంలో ఎంతో పోరాటం చేసిన మహా ఘనుడని, వారి ఆశయాలను కొనసాగిస్తూ యువత ఎప్పుడు ముందంజతో ఉండి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని, యవతకు నా సహకారం ఉంటుందని, అలాగే ఆరె కుల సంక్షేమ సంఘం సభ్యులు కోరగానే వారి సంఘం కమిటి హాల్ నిర్మాణానికి ఎస్‌డిఎఫ్ నిధులు రూ. 10 లక్షలతో సోమవారం కమిటి హాల్ కు శంఖుస్థాపన చేశామని, గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేసి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని వారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా, మాజీ సర్పంచ్ అంకం రమేష్, ప్రజా ప్రతినిధులు, యువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అబివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయటం పట్ల

మంత్రి శ్రీదర్‌బాబు చిత్రపటానికి పాలాభిషేకం


మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గానికి అభివృద్ధి పనుల కోసం రూ.33కోట్లు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటానికి సోమవారం మంథనిలో యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత పెద్దఎత్తున అభివృద్ధి నిదులు మంజూరు చేయటం జరిగిందని వారు అన్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు మంత్రి శ్రీధర్‌బాబు తీసుకవచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాడని వారు అన్నారు. యూత్‌కాంగ్రెస్ అద్యక్షుడు ఎరుకల ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఆజీంఖాన్, మంథని సత్యం, నర్సింగరావు, కుడుదుల వెంకన్న,రాంరాజశేఖర్, పెంటరి రాజుతదితరులు పాల్గొన్నారు.



## మంథని ఎంపిడివోగా శ్రీనివాస్ భాద్యతల స్వీకరణ

మంథని - ప్రభాతవార్త



మంథని మండల అబివృద్ధి అధికారిగా శ్రీనివాస్ సోమవారం భాద్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇంఛార్జీ ఎంపిడిఓ గా ఉన్న ఉమేష్ స్థానంలో శ్రీనివాస్ బాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపిపి కొండ శంకర్ ఎంపిడివోకు గ్రీన్ పెన్నును బహుకరించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ మండలంలోని ప్రజాప్రతిధులతో పంచాయితీ కార్య దర్శులతో అధికారులతో సమన్వయం చేసుకుంటూ మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లటానికి కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి స్వరూప్‌రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ శివాలయ ధ్వజస్తంభ ప్రతిష్ట వేడుకలకు హజరైన మాజీ ఎంపి దంపతులు



**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలం చల్లూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శివాలయ ధ్వజస్తంభ వేడుకలలో భాగంగా సోమవారం ధ్వజస్తంభ ప్రతిష్ట, పార్వతి సమేత మహలింగేశ్వర స్వామి కళ్యాణ వేడుకలకు మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్ దంపతులు రాగా ఆలయ కమిటి చైర్మన్ వాల బాలకిషన్ రావు, సభ్యులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ధ్వజస్తంభ ప్రతిష్టలతో పాటు మహా గణపతి, పార్వతి సమేత లింగేశ్వర స్వామిలకు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వారు ప్రత్యేక పూజలు చేశారు. శివాలయ ధ్వజస్తంభ వేడుకలలో భాగంగా ధ్వజస్తంభ ప్రతిష్టతో పాటు పార్వతి సమేత మహాలింగేశ్వర స్వామి కళ్యాణ వేడుకలకు జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రాగా ఆలయ కమిటి చైర్మన్ వాల శైలజా బాలకిషన్ రావు, సభ్యులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ధ్వజ స్తంభం ప్రతిష్టతో పాటు మహాగణపతి, పార్వతి సమేత లింగేశ్వర స్వామి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం వారు ప్రత్యేకపూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధావ రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, మాజీ సర్పంచులు లక్ష్మీ మల్లారెడ్డి, జ్యోతి రమేష్, నారాయణ తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శివాజీ జయంతి వేడుకలు



**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలం చల్లూరు గ్రామంలో సోమవారం ఘనంగా ఛత్రపతి శివాజీ 350 వ జయంతి వేడుకలు మండల బిజెపి, మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి వినోద్ కుమార్, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు రామకృష్ణ రావు, ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధావా రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు ఆదిరెడ్డి, జిల్లా బిజెపి నేతలు నర్సింహ రాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ టర్న్ ఔట్ పెరిగేలా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ కార్యక్రమాల నిర్వహణపై సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ఎన్నికల అధికారి.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్ టర్న్ అవుట్ పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సంబందిత అధికారులను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ ఓటర్ల నమోదుకు జనవరి 1, 2024 ప్రామాణికంగా తీసుకొని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ ఓటరు జాబితా రూపొందించామని,అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా నూతనంగా నమోదైన ఓటర్ల జాబితా వివరాలను మరోసారి ధృవీకరించుకోవాలని ఆయన సూచించారు. ఎకునే విధంగా వినూత్న రీతిలో స్వీప్‌కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాష మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలో ఒకే కుటుంబంలోని ఓటర్లు వివిధ పోలింగ్ కేంద్రాలలో నమోదు అయిన వారిన ఒకే పోలింగ్ కేంద్రంలో నమోదు చేయడం జరిగిందని తెలిపారు.ఫారం 8 ద్వారా పోలింగ్ కేంద్రం మార్చుకోవడానికి ధరఖాస్తు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ దివాకర్,కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్,జగిత్యాల ఇంచార్జీ ఆర్డీవో ఎస్‌డిసి శ్రీనివాస్,తహశీల్దార్లు వరందన్,చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## మానస ఎక్సలెన్స్‌లో అన్యువల్ అథ్లెటిక్ అండ్ స్పోర్ట్స్ మీట్ ముగింపు వేడుకలు

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**
జిల్లా కేంద్రంలోని కరీంనగర్ రోడ్డులో గల మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఫిబ్రవరీ 15 నుండి 17 వరకు స్థానిక రామాలయం దగ్గర గల తెలంగాణ క్రీడా ప్రాంగణంలో మూడు రోజుల పాటు నర్సరీ నుండి 8వ తరగతి విద్యార్థులకు అథ్లెటిక్,స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో భాగంగా పలు క్రీడలకు పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి పట్టణంలో గల పలు రంగాలకు చెందిన ప్రముఖులు ప్రజాప్రతినిధులు వార్డు కౌన్సిలర్లు గాజుల రాజేంధర్,శ్రీలత,తిరుమలయ్య,పల్లెపు రేణుక,మొగిలి,ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలతో అతిథులకు స్వాగతం పలకడం జరిగింది.స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా నిర్వహించిన పలు క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన దాదాపు 500 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్,సిల్వర్ మెడల్స్,అందజేసి విద్యార్థులను భవిష్యత్తులో మరిన్ని పథకాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రజితరావు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుండి మరింత విద్యార్థుల్లో పోటీ తత్వం పెంపొందించడానికి సిద్దార్థ విద్యాసంస్థల్లో గల అన్ని బ్రాంచుల్లో ప్రతినెల ఇంటర్నల్ స్పోర్ట్స్ నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్,ట్రస్మా జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయినపల్లి శ్రీధర్‌రావు,హరిచరణ్‌రావు,మౌనికారావు,ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చతప్రతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ



**గొల్లపల్లి,ప్రభాతవార్త :**
శివాజీ జయంతి సందర్భంగా మండలంలోని చిల్వాకోడూర్‌లో చత్రపతి శివాజీ హిందూ సేన ఆధ్వర్యంలో వెంగళాపూర్ గ్రామాలలో యువకులు ర్యాలీగా తరలివచ్చి శివాజీ విగ్రహాలను ఆవిష్కరణ చేశారు.రాపల్లిలో భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో రంగదామునిపల్లిలో శివాజీ విగ్రహాల వద్ద జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శివాజీ యొక్క గొప్పతనాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో భజరంగ్‌దళ్,ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు బుర్ర లోకేష్,భలభక్తుల కిషన్,ఈర్తి మధుకర్,పెద్దూరి రాయమల్లు,మాటేటి తిరుపతి,గుంటుకుల రమేష్,ఈర్గ రవీంధర్,సామల స్వామి,మల్లేశం,వేములవాడ లక్ష్మణ్,పెద్దూరు మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గారం మండల కేంద్రంలో ఘనంగా చతప్రతి శివాజీ జయంతి వేడుకలు

**బుగ్గారం,ప్రభాతవార్త :**
బుగ్గారం మండల కేంద్రంలో సోమవారం రోజున చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని జైశ్రీరామ్ నినాదాలతో శోభాయాత్ర చేసి అనంతరం వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యువత తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ప్రమాద భీమా చెక్కు అందజేత

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**



మండంలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామనికి చెందిన బిఅర్ఎస్ కార్యకర్త ఎండీ ముస్తాక్ ఇటివల కరెంట్ షాక్‌తో మృతిచెందగా బిఅర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో వారి కుటుంబ సభ్యుల కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ బిఅర్ఎస్ పార్టీ ప్రమాద భీమా చెక్కును సోమవారం రోజున అందజేశారు.ప్రమాద భీమా దరఖాస్తు చేయించిన మాజీ సర్పంచ్ నూతిపెల్లి గంగరాజు,ముత్తయ్యను ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు చీటి వెంకట్రావ్,ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా ప్రచార కార్యదర్శిగా కళ్యాణపు శ్రీనివాస్



**చొప్పదండి ప్రభాతవార్త:**
చొప్పదండి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాణపు శ్రీనివాస్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రచార కార్యదర్శిగా నియామకం అయ్యారు. ఈ మేరకు చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం చేతులమీదుగా నియామక పత్రాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టే సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా నియోజకవర్గ ఇంచార్జీ ఆకుల ఆజయ్, టౌన్ సోషల్ మీడియా ఇంచార్జీ సంబోజి సునిల్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యాక్షులు సత్తు శ్రీనివాస్, మైనార్టీ టౌన్ అద్యక్షులు వలికాన్ తదితరులు పాల్గోన్నారు.

## క్షేత్ర స్థాయిలో వరి పోలాల సందర్శన



**చొప్పదండి ప్రభాతవార్త:**
మండల పరిదిలోని చిట్యాలపల్లి గ్రామంలో మండల వ్యవసాయశాఖ అధికారి వంశీకృష్ణ ఆద్వర్యంలో క్షేత్రస్థాయిలో వరి పోలాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. జింకు లోపాలు ఉన్న వరి పంటలను గుర్తించి తగిన మందులను పిచికారి చేసుకోవాలని సూచించారు. కాంప్లెక్స్ ఎరువులు దుక్కిలో వేసుకోవాలని పైపాటున వేయవద్దని అన్నారు. తెగుళ్లను అరికట్టేందుకు మొతాదులో వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు వ్యవసాయ విస్తరణ అధికారి పలువురు రైతులు పాల్గోన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి శానిటేషన్ సిబ్బంది సమస్యలు పరిష్కరిస్తా

**- కలెక్టర్ ముజిమ్మిల్‌ఖాన్**



**మంథని - ప్రభాతవార్త:** మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో విదులు నిర్వహిస్తున్న శానిటేషన్ సిబ్బందికి గత 9నెలల నుండి వేతనాలు రావటం లేదని తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్‌ఖాన్‌కు వినతిపత్రం అందించగా వెంటనే స్పందించిన కలెక్టర్ మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని వారి హామి ఇచ్చారు. సోమవారం మంథని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్‌ను వారు కలిసి వారి సమస్యలను వివరించారు. మాతాశిశు ఆసుపత్రిలోని శానిటేషన్ సిబ్బందికి 16నెలల వేతనాలు రాలేదని, సామాజిక ఆసుపత్రిలోని శానిటేషన్ సిబ ్బందికి 9నెలల నుండి వేతనాలురాలేదని తాము జీవనం గడపటం కష్టంగా ఉందని వారు తెలిపారు. తమకు రావల్సిన జీతాలను అందించి ఆదుకోవాలని వారు కోరారు. దీనిపైన స్పందించిన కలెక్టర్ వారి సమస్యను మూడు రోజుల్లో పరిష్కరిస్తానని వారికి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది శ్రవణ్, చెందు, శ్రీకాంత్, రమాదేవి, లక్ష్మి, ప్రమీల, స్వప్న, వాణి తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి స్థలం పరిశీలించిన కలెక్టర్ ముజిమ్మిల్ ఖాన్



**మంథని - ప్రభాతవార్త:** మంథని పట్టణంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి అనువైన స్థలాన్ని పరిశీలిస్తున్నామని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్ మంథని ప్రభుత్వ ఆసుపత్రిని వందపడకల ఆసుప త్రి నిర్మాణ స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని ప్రజలకు మెరుగైన వైద్య అందించటానికి వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుకు అనువైన స్థలాన్ని పరిశీలించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఆసుపత్రి నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలిస్తున్నామని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న ఆసుపత్రి భవనం పాతది కావటంతో దీనిని ఎక్కువగా మరమ్మత్తులు చేసే పరిస్థితి ఉన్నందున ఆసుపత్రి పక్కనే ఎక్కువగా ఖాళీ స్థలం ఉండటంతో వంద పడకల ఆసుపత్రిని నిర్మాణం చేయటానికి పరిశీలిస్తున్నామన్నారు. ప్రస్తుత ఆసుపత్రిని కూల్చివేసి పక్కన ఉన్న ఖాళీస్థలాన్ని కలిపి అదే స్థలంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టేందుకు గల అవకాశాలను పరిశీలించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగామంథనిలో వందపడకల ఆసుపత్రి నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేసి పక్కా కార్యచరణ రూపొందిచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రమాకాంత్, మంథని ఆసుపత్రి ఇంఛార్జీ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## పెండింగ్ జాతర పనులు సకాలంలో పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో సమ్మక్క సారలమ్మ జాతర పనులు సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో రామగుండం గోదావరి నది వద్ద, అంతర్గాం గోలివాడ వద్ద నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అదనపు కలెక్టర్ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై గతంలో నిర్వహించిన సమావేశంలో నిర్ణయించిన జాతర పనుల పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతరలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని, అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకునే ఈ జాతరను విజయవంతంగా నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, సన్నద్ధం కావాలని అన్నారు. జాతర నిర్వహణ అంశంలో ప్రతి క్క శాఖ తమకు కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్‌శ్రీకాంత్, ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్, ఆర్‌ఎఫ్‌సిఎల్ అధికారులు, కార్యాలయ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను నిర్ధేశిత సమయంలో పరిష్కరించాలి

**- స్థానిక సంస్థలు తాగునీటి,పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి**

**- జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్ ఖాన్**



**మంథని - ప్రభాతవార్త:** ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలు ఇచ్చే దరఖాస్తులను సమస ్యలను అధికారులు నిర్ధేశిత సమయంలో పరిష్కరించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్‌ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం మంథని తాహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి ధరఖాస్తులను సస్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని పట్టణంలో నూతన బస్తీ దవఖానాల ఏర్పాటుకు అనువైన భవనాలను గుర్తించాలని ఆయన డిప్యూటీ డిఎంహెచ్‌వోను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను హెల్త్ సబ్‌సెంటర్లను నిరంతరం తనిఖీలుచేస్తూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా గైనకాలజిస్టులు, వైద్యాధికారులు పకడ్బందీగా విధులు నిర్వహించేలా పర్యవేక్షణ ఉండాలన్నారు. అదేవిధంగా మంథని డివిజన్ జరుగుతున్న ప్రసవాలపైన సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. అదేవిధంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరుగుతున్న ప్రసవాలు,సిజేరియన్ల ఆపరేషన్లపైన నివేదిక ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్టుల పోస్టులు ఖాళీగా ఉంటే వెంటనే భర్తీ చేయాలన్నారు. అదేవిధంగా ఆసుపత్రిలోని రోగులు బయట మందులు కొనుగోలుచేసే పరిస్థితి లేకుండా ఎప్పటికప్పుడు స్టాక్ పర్యవేక్షణ చేయాలన్నారు. స్థానిక సంస్థలు తాగునీటి, పారిశుద్య నిర్వాహణ ప్రధాన కర్త వ్యంగా పనిచేయాలన్నారు. మంథని డివిజన్ వ్యాప్తంగా వాటర్ ఆడిట్ నిర్వహించాలన్నారు. ప్రతి గ్రామం వారిగా విద్యాలయాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ భవనాలు ప్రతిఇంటికి తాగునీటి సరఫరా స్తితిగతులపై నివేదిక తయారు చేయాలన్నారు. అదేవిధంగా గ్రిడ్ ఇంట్రా నీటి సరఫరా వివరాలు పరిశీలించాలన్నారు. రాబోయే వేసవిలో తాగునీటికి ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. మంథనిలో పారిశుద్య నిర్వాహణ మరింత మెరుగు పడే అవసరం ఉందన్నారు. అవసరం మేర డంప్‌షెడ్ల నిర్మాణాలు తయారు చేసుకోవాలన్నారు. అవసరమైన మేర చెత్త సేకరణ ఆటోలను ప్రోక్యూర్ చేసుకోవాలన్నారు. ప్రణాళిక బద్ధంగా చెత్తసేకరణ నిర్వాహణ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మంథని డివిజన్‌వ్యాప్తంగా ఉన్న ఇటుక బట్టీలను తనిఖీ చేసి అక్కడి కార్మికుల స్థితిగతులు పరిస్థితులు కార్మికులకు కల్పించిన వసతులు వారి జీవన విధానం తదితర అంశాలపైన పూర్తి నవేదికను నాలుగు రోజుల్లో అందివ్వాలని అధికారులను ఆదేశించారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాలువల ద్వార ఆయకట్టు చివరి వరకు సాగు నీరు చేరేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సాగు నీటి సమాచారం ఎప్పటికప్పుడు రైతులకు సమాచారం అందించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించి వారి సమస్యలను సానుకూలంగా ఆలకించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హనుమనాయక్, తాహసీల్దార్ రాజయ్యతోపాటు డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఏరియాలలో పెండింగ్ ఫైల్స్ లేకుండా ఉండాలి

**- జిఎం నర్సనల్ (ఐఆర్‌అండ్‌పిఎం) బి.హనుమంత రావు**



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ఏరియాలలో పెండింగ్ ఫైల్స్ లేకుండా ఉండాలనిజిఎం పర్సనల్ ఐఆర్ అండ్ పిఎం బి.హనుమంత రావు పర్సనల్ విభాగం అధికారులకు సూచించారు. సోమవారం సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఆర్జీ 2, 3, ఎఎల్‌పి ఏరియాల పర్సనల్ విభాగం అధికారులతో జిఎం పర్సనల్ ఐఆర్ అండ్ పిఎం బి.హనుమంత రావు సోమవారం సమీక్షించారు. ఈ సమావేశంలో మూడు ఏరియాలలో పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులు, సిఎంపిఎఫ్, హెచ్‌బిఎల్‌ఆర్‌ఎస్, మెడికల్ కార్డ్స్, క్వార్టర్ల కేటాయింపు, ఉద్యోగుల క్రమశిక్షణ చర్యలు, నామినేషన్ ఫారాలను పూర్తి చేయించడం, పదోన్నతులు, డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ సమయంలో పేర్లు పంపించేటప్పుడు ఖచ్చితంగా నిబంధనల ప్రకారం అన్ని రకాల డాక్యుమెంట్లు పరిశీలనలు జరపాలని అన్నారు. ఈ సమావేశంలో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, పర్సనల్ మెనేజర్ ఆర్జీ 3 రవీందర్ రెడ్డి, పర్సనల్ మెనేజర్ ఆర్జీ 2 ఎస్.అనిల్ కుమార్, డివైపిఎంలు వేణుగోపాల్, వంశీధర్, శ్రీహరి, హరీష్, సీనియర్ పర్సనల్ అధికారి ఎల్.రవిచంద్ర, సంక్షేమాధికారులు ఓంకారి బాబు, సాయికృష్ణ, రాజు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ ప్రజల అర్జిలను స్వీకరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యాత ఇచ్చి ప్రజలు ఇచ్చిన అర్జిలను క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ టర్న్ ఔట్ పెరిగేలా

## విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఓటర్ టర్న్ అవుట్ పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, పెండింగ్ ఓటరు దరఖాస్తులు వంటి పలు అంశాలపై ఆయన సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్‌లు జె.అరుణశ్రీ, శ్యాం ప్రసాద్ లాల్‌లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించడం జరిగిందని, ఓటరు జాబితాలో వచ్చే మార్పులపై ఎప్పటికప్పుడు స్థానిక రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంథని ఆర్డీఓ హనుమ నాయక్, పెద్దపల్లి తహశీల్దార్ రాజ్‌కుమార్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, కలెక్టరేట్ ఎన్నికల సెక్షన్ సిబ్బంది ఈశ్వర్, ఐటి సిబ్బంది కిరణ్, వరప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

